

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 27 జూన్ 2024 12పేజీలు


# నిధుల కొరత..
# వెక్కిరిస్తున్న పాలన




- ప్రత్యేక పాలన.. పట్టాలెక్కే నా.?
- పాలకవర్గాలు ఏర్పడితేనే కేంద్ర నిధులు.
- ముంచుకొస్తున్న వర్షాకాలం సీజన్..



సూర్య కాల్వ శ్రీరాంపూర్

గ్రామ పంచాయతీల్లో నిధుల లేమి..
ఒకపక్క వర్షాకాలం సీజన్..వ్యాధుల కాలం దగ్గరలోనే ఉండటంతో పంచాయితీల్లో నిధులు లేక పారిశుద్ధ్య పనుల నిర్వహణకు కార్యదర్శులు కొట్టుమిట్టాడుతున్నారు. జనవరి ఆఖరు నాటికి సర్పంచ్ ల పాలకవర్గాల పదవీకాలం ముగియటంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనకు శ్రీకారం చుట్టింది. కాల్వ శ్రీరాంపూర్ మండలంలో 24 గ్రామ పంచాయతీ లతోపాటు జిల్లాలో 266 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటన్నింటిలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగు తుంది. మూడు, నాలుగు నెలలుగా ఎన్నికల క్రతువులు అధికార యంత్రాంగం నిమగ్నం అవటంతో పంచాయతీల పాలనపై పర్యవేక్షణ కొరవడింది. నిధుల లేమితో అభివృద్ధి పనులు, మరమ్మతులకు ఆటంకంగా మారుతుంది. సర్పంచుల పదవీకాలం ముగిసి ఐదు నెలలు అవుతుంది అప్పటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది.

2 లో..



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

సూర్య, రాయికల్

సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు.రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామ పంచా యతీని, అంగన్ వాడి సెంటర్ ను, పాఠశాలను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతి ద్వారా పంపిణీ మందులు దేనికోసం ఇస్తున్నారు, ఇక్కడ ఎంత మంది (మిగతా 2లో)



రామగుండంలో జిల్లా కలెక్టర్
## సుడిగాలి పర్యటన

- పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరిచేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టండి
- ప్రజాసంచార ప్రాంతాలలో మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలి
- ఆర్అండ్ బి అధికారిని సస్పెండ్ చేసిన కలెక్టర్

సూర్య-గోదావరిఖని:

2 లో



## పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

సూర్య రాజన్న సిరిసిల్ల.

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- సివిల్ పనుల్లో వేగం పెంచాలి
- పంచాయతీరాజ్ శాఖ పనులపై కలెక్టర్ సమీక్ష

2 లో



## మైదానంలో కందకాలను పూడ్చిన అధికారులు

సూర్య, హుజురాబాద్

2లో..






# నిధుల కొరత.. వెక్కిరిస్తున్న పాలన..!

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

సర్పంచుల పదవీకాలం ముగిసేనాటికి ఖాతాల్లో సున్న నిల్వలు ఉన్నాయి ప్రభుత్వం నుంచి కొన్ని నెలలుగా నిధులు రాకపోగా ఎప్పుడు వస్తాయో స్పష్టత లేకపోవడంతో పాలనకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుంది. నిధుల లేమి తో సర్దుబాటుతో కాలం వెళ్లదీస్తున్నట్లు కార్యదర్శులు పేర్కొంటు న్నారు. వర్షాకాలం ప్రారంభం దృష్ట్యా పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయాలని జిల్లా అధికారులు ఆదేశిస్తున్నారు. దీంతో మూలిగే నక్కపై తాటి కాయ పడ్డ చందంగా మారిందని పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు.

**అందుబాటులోకి ప్రత్యేక అధికారులు.**

ఒక్కొక్క అధికారికి రెండు,మూడు, నాలుగు పంచా యతీల పాలనను పర్యవేక్షించటం రోజువారిగా సాధ్యపడటం లేదు కనీసం వారానికొసారైనా ఆయా గ్రామాల్లో పర్యటించలేకపోతున్నారు. ఎన్నికల సమయం ముగియడంతో ప్రత్యేక అధికారులు పంచాయతీల బాట పట్టాలని ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నారు.వర్షాకాలంలో చేపట్టాల్సిన పనులపై కార్య చరణ రూపొందించుకోవాలని సూచిస్తున్నారు.

**నిధులు లేక.. పనులు సాగక.**

పంచాయితీలు నిధుల కొరతతో కొట్టుమిట్టాడు తున్నాయి ముఖ్యంగా చిన్న పంచాయతీల ఆర్థిక పరిస్థితి అధ్వానంగా తయారవుతుంది జిల్లాలోని కొన్ని గ్రామాల్లో చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించే ట్రాక్టర్ లో ఇంధనం పోయడానికి డబ్బులు లేక పంచాయతీల భవనాలు, బోరు మోటర్లు తదితరాలకు బిల్లులు చెల్లించడానికి నిధులు లేవని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో ముందస్తుగా చేపట్టాల్సిన పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు

**- పాలకవర్గాలు ఏర్పడితేనే కేంద్ర ప్రభుత్వ నిధులు.**

పంచాయతీలకు సక్రమంగా నిధులు విడుదల కాకపోయినా పాలకవర్గాలు ఉన్నప్పుడు సర్పంచులు ఏదో విధంగా డబ్బులు సర్దుబాటు చేసి పనులు ఆగకుండా చూసేవారు. సర్పంచ్ ల పదవీకాలం ముగియటంతో వారి స్థానంలో ప్రత్యేక అధికారులకు ప్రభుత్వం పాలనా పగ్గాలు అప్పగించింది. కొన్నిచోట్ల పనులు నిలిచిపోకుండా ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు నిధులు సర్దుబాటు చేసినప్పటికీ నెలల తరబడి వాటిని నిర్వహించాలనే దానిపై ఆందోళన చెందుతున్నారు. ప్రత్యేక అధికారుల పాలన ఉంటే కేంద్ర ప్రభుత్వం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు రావని పంచాయతీలకు పాలకవర్గాలను ఎన్నుకున్నాకే నిదులు విడుదల అయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

**కిస్తీ చెల్లించలేదని.. ఖాతాల నిలుపుదల.**

ఇటీవల కొన్ని పంచాయితీల్లో ట్రాక్టర్ల కిస్తీ చెల్లించలేదని ముందుగా కొందరు తాజా మాజీ సర్పంచుల, ఉపసర్పంచ్ ల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలను నిలుపుదల చేసినట్లు తెలుస్తోంది. తమ పదవీకాలం ముగిసిందని ఖాతాను ఎలా నిలుపుదల చేస్తారని ప్రశ్నించగా తిరిగి పునరుద్ధరించిన్నట్లు తెలిసింది. అనంతరం అదే పంచాయతీల కార్యదర్శిల ఖాతాలను స్తంభింపజేశారు. నిధులు లేక చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని అభ్యర్థించగా గడువులోగా చెల్లించాలని బ్యాంకు అధికారులు గట్టిగా చెప్పి మినహాయింపు ఇచ్చినట్లు సమాచారం.

**ఆదాయం అంతంత మాత్రమే.**

జిల్లాలోని చాలా పంచాయతీలకు ఆదాయం అంతంత మాత్రమే వచ్చిన కొద్దిపాటి నిధులతో వేతనాలు నిర్వహణ పనులు చేపడుతున్నారు. చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లలో డీజిల్ పోయలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రత్యేక అధికారుల పాత్ర నామ మాత్రమే అనే విమర్శలు ఉన్నాయి. పల్లె ప్రగతి పనులు చేపట్టాలంటే నిరంతరం నిధులు విడుదలయితేనే సాధ్యమవుతుంది. నెలవారి పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లింపులు లేక చాలా చోట్ల వారు పనులు మానుకుంటున్నారు .రక్షిత మంచినీటి పథకాల, వీధి దీపాలు ,ట్రాక్టర్ల వాయిదాలు, విద్యుత్ బిల్లులు ఇలా కొన్ని నెలనెలా కచ్చితంగా చెల్లించాల్సిందే.పెద్ద పంచాయతీల్లో పన్నుల వసూలతో నెట్టుకొస్తున్నారు చిన్న పంచాయతీల్లో ఆదాయ వనరులు కొరబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ఉన్నతాధికారులకు నివేదించాం.**

పంచాయతీల్లో నిధుల కొరత విషయాన్ని రాష్ట్ర ఉన్నతాధికారులకు నివేదించినట్లు పంచాయతీ అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులు త్వరలో వచ్చే వీలుందన్నారు 2024- 25 వఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్ను వసూలు పూర్తి చేయాలని కార్యదర్శులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రస్తుతానికి కేంద్ర ప్రభుత్వ నిధులతో పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

**సర్పంచుల ఎన్నికలపై నీలి నీడలు.**

రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల కారణంగా వాయిదా పడిన సర్పంచుల ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం లేదు మరికొన్ని నెలలు ప్రత్యేక అధికారులతోనే నెట్టుకొచ్చి పాలన గాడిలో పడిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు రాకుండా కేంద్రం ఇచ్చే నిధుల ద్వారా పాలకవర్గాలు గ్రామపంచాయతీలను నెట్టుకొచ్చాయి .ప్రస్తుతం రాష్ట్రం ,కేంద్రం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోవడంతో అంతగా ఆదాయ వనరులు లేని గ్రామాల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతుంది.

**రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుంది.**

**ఎంపీడీవో రామ్మోహన చారి (కాల్వ శ్రీరాంపూర్).**



గ్రామపంచాయతీలను వేధిస్తున్న నిధుల కొరత అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుంది. గ్రామ పాలకవర్గాలను ఎన్నుకోకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి. అయినప్పటికీ వర్షాకాలం నేపథ్యంలో చేపట్టాల్సిన అత్యవసర పనులకు ఆటంకం కలగకుండా ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు చొరవ చూపుతున్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు నిధులు మంజూరు చేసే అవకాశం ఉంది.

# రామగుండంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

**సూర్య-గోదావరిఖని:**

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం రామగుండం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. ముందుగా రామగుండం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మంజూరు చేసిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రామగుండంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దుర్గయ్యపల్లిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, గోదావరిఖని పట్టణంలోని గాంధీ నగర్ లో ఉన్న ప్రభుత్వ హై స్కూల్ పరిస్థితులను కలెక్టర్ స్వయంగా పరిశీలించి విద్యా బోధనపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం రామగుండం మునిసిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు, మెప్మా కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశం



చారు. అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ తో అధికా రులకు పలు సూచనలు చేశారు. అనంతరం మెప్మా అధికారులు, మహిళా సంఘాలతో కలెక్టర్ సమావేశమై అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పనుల వివరాలు తెలుసుకొని, పట్టణంలో పాఠశాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని అన్నారు. రాబోయే నెల రోజుల వ్యవధిలో పాఠశాల పెయింటింగ్ బృందాలు పట్టణానికి చేరుకుంట ాయని, పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తిచేసి పెయింటింగ్ వేయడానికి సన్నద్ధం చేయాలని, అవసరమైన చోట అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు సంబంధిత అధికారులను సంప్రదించి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, ఇతర జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో మహిళా సంఘాల ద్వారా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని, బ్యాంకర్లను సంప్రదించి బ్యాంకు లింకేజీ ద్వారా క్యాంటిన్లు త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇంకా ఈ సమావేశంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా పలు ఆశ్రమాలను సందర్శించిన కలెక్టర్ వాటి నిర్వహణ అందులో ఉన్న పిల్లల బాధ్యతపై ఆరా తీశారు. ఆ తర్వాత పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న సేవలను సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి రామగుండం రోడ్లు భవనాల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎండి.జావిద్ విధుల పట్ల నిర్లక్ష్యంగా వివరించడంతో సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. సదరు ఇంజనీర్ పై విచారణ పూర్తయ్యే వరకు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్లడానికి వీలులేదని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపడుతున్న పలు అభివృద్ధి పనుల పై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా జిల్లాలో మంజూరైన పనుల వివరాలు ఇప్పటి దాకా ఎన్ని మంజూరు అయ్యాయి, ఎన్ని పూర్తి అయ్యాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. (ఎం.ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్.) ఉపాధి హామీ పథకం కింద ఎన్ని గ్రామపంచాయతీ భవనాలు నిర్మించారు? ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయి?, అమ్మ ఆదర్శ పాఠశాలల కింద విద్యాలయాల్లో ఎన్ని పనులు చేపట్టారో అడిగి తెలుసుకున్నారు. పంచాయతీరాజ్ శాఖ కింద మొదలు పెట్టిన రోడ్స్ , ఇతర నిర్మాణ పనులలో వేగం పెంచి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో పంచాయతీరాజ్ శాఖ ఈఈ సూర్య ప్రకాష్, డీ.ఈ.లు.శ్రీనివాస్, సత్యనారాయణ, సుధాకర్ రెడ్డి, పవన కుమారి, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# మైదానంలో కందకాలను పూడ్చిన అధికారులు

**సూర్య, హుజూరాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో అసంపూర్తిగా వదిలివేసిన కందకాలను బుధవారం అధికారులు పూడ్చివేశారు. ఈనెల 23వ తేదీన " సూర్య " దినపత్రికలో అసంపూర్తి నిర్మాణాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు పేరిట జిల్లా పేజీలో వార్త ప్రచురితమైంది. మైదానంలో అసంపూర్తిగా ఉన్న నిర్మాణాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఆ వార్తలో విషధీకరించగా, దీనికి స్పందించిన పాలకవర్గం సంబంధిత అధికారులు బుధవారం మైదానంలో ఉన్న అసంపూర్తి నిర్మాణాలను జెసిబి తో పూడ్చివేశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

పేషెంట్లు ఉన్నారు, బి. పి,, షుగర్ వ్యాధి ఉన్నవారికి మందులు పంపిణీ చేస్తున్నారా, వారికి సంబంధించిన టెస్టులు నిర్వహిస్తున్నారా లేదా అని పల్లె డాక్టర్ ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీలలో రికార్డుల నమోదు సరిగా ఉన్నాయా లేదా అని రికార్డులను పరిశీలించారు. హరిత హారంలో భాగంగా నర్సరీ మొక్కలను కలెక్టర్ పరిశీలించి ఎన్ని మొక్కలు ఉన్నాయి, ఏ మొక్కలు ఎక్కువగా పంపిణీ జరుగుతుంది, ఇంట్లో పెంచుకునే మొక్కలు ఏమేమి ఉన్నాయి అని అడిగారు. మొక్కలకు నీరు పోసి సంరక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అంగన్ వాడి సెంటర్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.పిల్లలకు సంబంధించిన రిజిస్టర్ నమోదు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. 0-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలు ఎంతమంది ఉన్నారు, పిల్లలు రోజు వస్తున్నారా అని వారి అటెండెన్స్ వివరాలను కలెక్టర్ చెక్ చేశారురోజు వారికి ఇచ్చే ఆహార మెనూను, వయస్సుకు తగ్గట్టుగా పొడవు, బరువు ఉన్నారా, వారికి దేనికి సంబంధించిన ప్రోటీన్స్ ఆహారం ఇస్తున్నారు, బరువు తక్కువగా ఉన్న వారికి బాలామృతం ఇస్తున్నారా లేదా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అలాగే టాయిలెట్స్ ను ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలని, లైటింగ్ కూడా సరిగా లేదని చీకటిగా ఉందని పిల్లలకు ఇబ్బంది కలుగుతుందని వెంటనే తగిన మరమ్మతులు చేయడానికి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు.అంగన్ వాడి సెంటర్లో గర్భిణీలు, బాలింతలు ఎంతమంది ఉన్నారు, వారికి సంబంధించిన వివరాలను, వారికి పంపిణీ చేసే ప్రోటీన్స్ గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో ఉనా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను కలెక్టర్ విజిట్ చేసి ఎంత మంది పేషెంట్స్ ఉన్నారు, వారికి దేనికి సంబంధించిన మందులు పంపిణీ చేస్తున్నారు, సిబ్బంది ఎంత మంది ఉన్నారు, స్టాక్ అందుబాటులో ఉందా లేదా అని తెలుసుకుని రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో ఉన్న గడికోట ఎంపీపీఎస్ స్కూల్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్కూల్ లో ఎంత మంది పిల్లలు ఉన్నారు, పిల్లలకు యూనిఫామ్స్ ఇంకా ఎందుకు పంపిణీ చేయలేదని, వెంటనే పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. టాయిలెట్స్ నిర్మాణం పూర్తి చేయకుండా మధ్యలో ఎందుకు వదిలేశారని వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంతమంది విద్యార్థులకు ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారని, పిల్లలకు అర్థమయ్యే విధంగా నాణ్యమైన చదువు నేర్పిస్తున్నారా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రాయికల్ మున్సిపాలిటీలో డ్రైనేజీ వ్యవస్థను, చెరువులను కలెక్టర్ పరిశీలించారు. ముంపు ప్రాంతాలలో గల చెరువును కలెక్టర్ పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు ఉండకుండా, ఇండ్లలోకి నీరు వెళ్ళకుండా నీటిని దారి మళ్లించి పెద్ద డ్రైనేజిని నిర్మించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.బోర్నపల్లిలో ఇసుక డంపును కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. గ్రామాలలో అక్రమ ఇసుక రవాణా ను అరికట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్,డిప్యూటీ సి.ఈ.ఓ. రఘువరన్, ఎమ్మార్వో మహమ్మద్ ఖయ్యూం, ఎంపీడీఓ, ఎం.పి.ఓ, వివిధ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కుమ్మక్కు రాజకీయాలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

రాబోయే పంచాయతీరాజ్ ఎన్నికలలో బిజెపిని ఎదుర్కోవడం కోసం టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ అన్నారు. బుధవారం ఆయన వెంకట్రావుపల్లి లో మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి మొదటి క్యాడర్ నాయకులు లేకున్నా భారతీయ జనతా పార్టీకి 72 వేల ఓట్లు వచ్చేసరికి కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు స్థానిక సంస్థల్లో గెలవడం కోసం చిల్లర ఆరోపణలు చేసుకుంటున్నారనీ అన్నారు. బూడిద లారీల్లో తరలించడంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ల మధ్య



ఆరోపణలు, ప్రత్యారోపణలు ప్రజలందరూ గమనించారని, ఈ అంశంపై నిజ నిజాలు తెలియాలంటే సిబిసిఐడి దర్యాప్తు చేయాలని, తప్పు ఎవరిదని తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేవలం నియోజకవర్గం ప్రజలు అభివృద్ధి గురించి అడుగుతారనే భయంతో ఇద్దరు కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు కాలం గడిపే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రమాణాలు చేసినంత మాత్రాన నిజాలు, అబద్ధాలు కావని అవినీతిపరులు, నిజాయితీపరులు కారని అన్నారు. తప్పుడు ఆరోపణలు చేసినందుకు కౌశిక్ రెడ్డిపై గాని పొన్నం ప్రభాకర్ పై గాని నేరెళ్ల మహేందర్ పై గాని కేసులు పెట్టాలని అన్నారు. ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యంరావు, బీజేపీ మండల అధ్యక్షుడు రాముల కుమార్, మర్రి రవీందర్, మండల ఉపాధ్యక్షుడు ఆవుల సదయ్య, పసి ప్రశాంత్, సల్పల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంబలి కేంద్రం.....

**సూర్య, వీణవంక**



ఆ.... అంబలి కేంద్రానికి 60 రోజులు.... ! నేటితో 2 నెలలు పూర్తి..... ప్రజల్లో ఆదరణ రోజు రోజుకు పెరుగుతుంది ఈ అంబలి కేంద్రానికి..... వివరాల ప్రకారం... వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు గత రెండు నెలలుగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా బుధవారం రోజుతో 60 వ రోజు త్రాగునీరు సరఫరా, రాగుల జావ (అంబలి) పంపిణి చేశారు. ఇల్లందకుంట గ్రామానికి చెందిన స్వర్గీయ ఆళ్ళ మల్లయ్య (సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు) జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు భార్య ఆళ్ళ లింగమ్మ, కుమారుడు - కోడలు ఆళ్ళ కుమార్ - పుష్పలత, మనుమలు ఆళ్ళ శ్రీకాంత్, ఆళ్ళ రాజ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు చేస్తున్న స్వచ్ఛంద కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని కొనియాడారు. మాకు ఈ చక్కటి అవకాశాన్ని కల్పించిన సంస్థ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ కవి, గాయకులు మాట్లాడుతూ నేటితో రెండు నెలలు అంబలి, త్రాగునీరు సరఫరా కార్యక్రమాన్ని ముగిస్తున్నామని తెలిపారు. ఈ రెండు నెలలు మాకు సహకరించినటువంటి దాతలకు, నా తోటి వ్యవస్థాపక సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని, మా కార్యక్రమాలు ప్రజల కొరకు అవసరమైన సేవలను కొనసాగిస్తూనే ఉంటామని పేర్కొన్నారు.

## చొప్పదండి లో కూరగాయలు, గొర్రెల టెండర్

**సూర్య, చొప్పదండి**



పురపాలక సంఘం చొప్పదండి కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను జూలై-2024 నుండి మార్చి-2025 వరకు (9) నెలలకు కూరగాయల వారసంత,గొర్రె, మేకల వారసంతలను మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ అధ్యక్షతన కమిషనర్ కె. నాగరాజు సమక్షములో బహిరంగ వేలం నిర్వహించారు. ఈ కూరగాయల వారసంత వేళములో ముగ్గురు గురు పాల్గొనగా కొత్తూరి శ్రీనివాస్ రూ1,75,000-00 లకు అధిక వేళము పాట పాడి వేళము హక్కులు పొందారు. అలాగే గొర్రె, మేకల వారసంత వేళములో 4గురు పాల్గొనగా కొత్తూరి మహేష్ రూ? 7,26,000-00 లకు అధిక వేళము పాట పాడి వేళము హక్కులు పొందారని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో మేనేజర్ డి. ప్రశాంత్కుమార్, కార్యాలయ సిబ్బంది వేళం పాట దారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్ములన దినోత్సవం

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని టేకుర్తి మోడల్ స్కూల్లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్ములన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాల నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల గురించి, వాటి వలన కలిగే దుష్పరిణామాలు, నాడీ వ్యవస్థ పై అవి చూపే తీవ్ర ప్రభావాల గురించి సామాజికంగా ఆర్థికంగా ఎదుర్కొంటున్న సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో పిల్లలకు స్కూల్ బ్యాగులు అందచేత

**సూర్య, చొప్పదండి**



గుమ్లాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఉదారం మాన్విత జ్ఞాపకార్థం వారి తండ్రి ఉదరం శ్రీనివాస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పదివేల రూపాయలు విలువ గల స్కూల్ బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కూతురు జ్ఞాపకార్థం గత 3 సంవత్సరాల నుండి నేను చదువుకున్న పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్కులు అందజేస్తున్నానని తెలిపారు. ఈ పాఠశాలకు పూర్వ విద్యార్థిగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఈ విరాళం అందిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల తిరుపతి రెడ్డి,ఇజ్జగిరి శ్రీనివాస్ , బిసవేని రాజశేఖర్ గౌడ్, మెండె కొమ్రయ్య రామడుగు ప్రశాంత్, మండల శ్రీనివాస్ , చామనపల్లి సన్నీ,రామడుగు ప్రవీణ్, సంకరి తిరుపతి, ప్రధానోపాధ్యాయులు జి వీరేశం,సదానందం, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

## టేకుర్తి మోడల్ స్కూల్లో మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు

**సూర్య, ఇల్లందకుంట**



అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా రూరల్ సీఐ కిషోర్, ఎస్సై రాజకుమార్ ల ఆధ్వర్యంలో మండలంలోని టేకుర్తి మోడల్ స్కూల్లోని విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నతనం నుండి మాదకద్రవ్యాలు తీసుకోవడం వలన కలిగే దుష్ప్రయోజనాల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. తెలిసి తెలియని వయసులో విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ఒక్కసారి మత్తుకు బానిసైతే అది మన బ్రతుకులను చిత్తు చేసే వరకు వదిలిపెట్టదని, కావున విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ వాటికి బానిసగా కాకూడదని, కేవలం తమ చదువు పైనే దృష్టిని కేంద్రీకరించి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం "మాదకద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత" , " నీ జీవిత గమ్యాన్ని నూరేళ్ల జీవితాన్ని మత్తు మందుకు తాకట్టు పెట్టొద్దు ", " డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిస్తాం" అనే స్లోగన్లతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ కిషోర్, ఎస్సై రాజకుమార్ లతో పాటు హెడ్ కానిస్టేబుల్ అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సాహు మహారాజ్ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



సాహూ మహారాజ్ 150 వ జయంతి వేడుకలు బుధవారం హుజురాబాద్ పట్టణంలో మానవవాద నిలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొ%శీ%టాల బుచ్చయ్య, నాగరాజు, వేల్పుల మల్లేష్, సంధ్యేల వెంకన్న, రాం శ్రీనివాస్, బెల్లి రాజయ్య, పల్లె ప్రశాంత్, మారేపెల్లి మొగిలయ్య, మంద సమ్మయ్య, మల్లయ్య , రాం సారయ్య, బొడ్డు ఐలయ్య, కొకంటి స్వామి, కొమురయ్య, కోడూరి సమ్మయ్య, ప్రభాకర్, మౌటం రవీందర్, చల్లూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

**సూర్య, ఇల్లందకుంట**



ప్రతి ఏటా ముదిరాజులు అత్యంత పవిత్రంగా ప్రతిష్టాత్మకంగా జరుపుకునే పెద్దమ్మ తల్లి బోనాలను బుధవారం మండలంలోని సిరిసేడు గ్రామంలో అంగరంగ వైభవంగా ఇంటింటికి బోనాలతో డీజే పాటలతో ఆనందంగా జరుపుకున్నారు. వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఆ పెద్దమ్మ తల్లి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, అలాగే చేపలు పట్టడానికి వెళ్లిన సందర్భంలో చెరువులలో ఎటువంటి ఆపదలు ఎదురుకాకుండా ఎటువంటి ఆటంకాలు ఎదురుగాకుండా ఉండాలని నిండు మనసుతో ఆ పెద్దమ్మతల్లిని వేడుకుంటూ ముదిరాజుల ఆడబిడ్డగా కొలుస్తూ ఘనంగా బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ అధ్యక్షులు జెకే, సిరిసేడు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రెడ్డి సారంగం, కుల పెద్దమనిషి పుట్ట కుమారస్వామి, ఉపాధ్యక్షులు పుట్టరాజు, డైరెక్టర్లు, పెద్ద మనుషులు పద్మయ్య,చంద్రమౌళి, అశోక్, చిరంజీవి, శివ, రవి, చేరాలు, రాజాకోమురయ్య, సాయిలు, రాయమల్లు, రెడ్డి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అవగాహన కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళ సాధికారిక కేంద్రం అధికారులు మహిళలకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత మాట్లాడుతూ..... లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరము అని, చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే 3 నుంచి 5 సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని అన్నారు. ఆడపిల్లలు మహిళలపై, పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు వాటిపై పని చేస్తున్న చట్టాలు, కోసం పని చేసే సఖి 181 సెంటర్ సేవలు అందరూ తెలుసుకోవాలన్నారు. ఫైనాన్స్ లిట్రసి రోహిణి మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత పై, ఆర్థిక ప్రణాళిక, పొదుపు పై అవగాహన ఉండాలని తెలిపారు. వ్యాపారం చేయాలని ఆలోచన కలిగి ఉండి ఆర్థిక స్తోమత లేక వెనుకంజ వేసే మహిళలకు మహిళా సాధికారిక కేంద్రం ద్వారా సహాయం అందిస్తామని తెలిపారు. మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు మొదలైన అంశాలను గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ఏఎన్ఎం, అంగన్ వాడి టీచర్స్, ఆశా వర్కర్స్, వివోఏ లు పాల్గొన్నారు.

## పొన్నగుంట డెయిరీ ఉత్పత్తిదారుల సంఘాన్ని సందర్శించిన నాబార్డ్ డీజీఎం...

**- పొన్నగుట్ట బ్రాండ్ పేరుతో మార్కెటింగ్ చేసి అధిక లాభాలు సాధించాలి...**

**సూర్య పెగడపల్లి/ జగిత్యాల**



పెగడపల్లి మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో నాబార్డ్ వారి సౌజన్యంతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పొన్నగుట్ట డెయిరీ ఉత్పత్తిదారుల సంఘాన్ని నాబార్డ్ హైదరాబాద్ ఆర్వో నుండి విచ్చేసిన డీజీఎం బొల్ల శ్రీనివాసులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైరీ ఎపిఓ ద్వారా రైతులు మంచి అద నపు పాదాయాన్ని పొందవచ్చునని తెలిపారు. ఎల్లాపూర్, రాజారాంపల్లి, నామాపూర్, పగడపల్లి,నక్కపల్లి గ్రామాలలోని రైతులతో ఈ ఎఫ్ఈఓ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ యొక్క సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅ తిథిగా విచ్చేసిన నాబార్డ్ డీజీఎం బోళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులు డైరీ అనుబంధ వ్యవసాయ ఉత్పత్తులు ఈ డైరీ ఎపిఓ ద్వారా బల్క్ కూలింగ్ సెంటర్,ప్యాకింగ్ లేబులింగ్ మార్కెటింగ్ వీటితోపాటు విలువ ఆధారిత ఉత్పత్తులు పెరుగు బాదం మిల్క్ స్వీట్స్ తయారీ లాంటి ఉత్పత్తులను పొన్నగుట్ట డైరీ కంపెనీ ద్వారా మార్కెటింగ్ చేసుకొనవ చ్చున్నారు. ఈ కంపెనీలో ఇప్పటివరకు 150మంది రైతులకు షేర్ సర్టిఫికెట్స్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే వారు 500మంది రైతులను టార్గెట్ గా చేసుకొని వాటి ఉత్పత్తులను పొన్నగుట్ట బ్రాండ్ పేరుతో మార్కెటింగ్ చేసుకొని అధిక లాభాలను కంపెనీకి చేకూర్చాలని తెలిపారు. అలాగే నాబార్డ్ ఏజీఎం జయప్రకాష్ మాట్లాడుతూ ఈ డైరీ ఎపిఓకు బీడీఏ బిజినెస్ డెవలప్మెంట్ అసిస్టెంట్ గ్రాంట్ ను 500మంది సభ్యులైనప్పుడు 5లక్షల రూపాయల గ్రాంట్ ను ఇస్తామని తెలిపారు. అలాగే మార్కెటింగ్ చేసుకోవడానికి రూరల్ మొబైల్ వ్యాన్ కూడా నాబార్డ్ ద్వారా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 60మంది రైతులు, జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి సంపత్ కుమార్,జన వికాస ప్రతినిధి రాజు ఎపిఓ డైరెక్టర్లు, చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.





# మాదక ద్రవ్యాల వినియోగం జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుంది

### - అడిషనల్ కలెక్టర్ రాంబాబు

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



మాదకద్రవ్యాల వినియోగం మనుషుల జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తుందని అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం, రవా ణా వ్యతిరేక దినోత్సవం "మిషన్ పరివర్తన్" పురస్కరించుకొని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఐడి ఓసి లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలు ప్రజల యొక్క జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తాయని ముఖ్యంగా ప్రస్తుత సమాజ కాలంలో పిల్లలు దానికి అలవాటు పడుతున్నారని వారిని చెడు మార్గంలో పోకుండా మంచి మార్గంలో నడిపించేటువంటి కార్యక్రమాలు ప్రభుత్వం ఆధ్వర్యంలో చేస్తునా ్నమన్నారు. తల్లితండ్రులు ఇతరులు మాదకద్రవ్యాలను వినియోగించుకోకుండా, జగిత్యాల జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. మాదకద్రవ్యాలు గంజాయి, కొకైన్, నల్లమందు, ఓపియం ఇతర మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారి మాన సిక ఆరోగ్య పరిస్థితులు చాలా దారుణంగా క్షీణిస్తాయని, మానసిక ప్రవర్తనతో సంఘంలో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. మాదక ద్రవ్యాలు అమ్మినా కొన్న రవాణా చేసిన అందరికీ కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలు ఎక్కడైనా అమ్మినట్టు ఎవరి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసు , ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కి సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతూ అమ్మిన కొన్న అటువంటి వారిపై తక్షణ కఠినమైన చర్యలు తీసుకుంటారనీ వెల్లడించారు. కార్యక్రమంలో బి .సి వెల్ఫేర్ అధికారి సాయి బాబా , జిల్లా ఇంటర్ మీడియట్ విద్య అధికారి నారాయణ , జిల్లా వైద్య అధికారి సమియుద్దిన్, డి ఎస్ పి రఘు చందర్ అడిషనల్ డీఎంహెచ్వో వేణు గోపాల్ రెడ్డి, సి సి ఎస్ సిఐ లక్ష్మినారాయణ , ఎక్సైజ్ సీఐ సురేష్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్, టౌన్ సి వేణు గోపాల్, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ కొండయ్య, సీనియర్ అసిస్టెంట్ చంద్ర మోహన్, సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు హరి ఆశోక్ , నారాయణ, రామచంద్రం , విద్యా శాఖ , ఎక్సైజు , ఆటో యూనియన్ , విద్యార్థులు , అంగన్ వాడిలు పాల్గొన్నారు.



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### -కోరుట్ల ఎస్సై కిరణ్

**సూర్య -కోరుట్ల**

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరుట్ల ఎస్సై కిరణ్ అన్నారు. బుధవారం మిషన్ పరివర్తనలో భాగంగాపట్టణంలోని రామకృష్ణ జూనియర్ కళాశాలలో కోరుట్ల ఎస్ఐ ఆధ్వర్యంలో గంజాయి పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగాఎస్సై మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మత్తుకు అలవాటు పడి విలువైన నిండు జీవితాన్ని పాడు చేసుకోవద్దని అన్నారు. మాదకదవ్యాలు అలవాటు వల్ల అవయవాలు దెబ్బతిని ఆరోగ్యం దెబ్బతిని క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడతారని అన్నారు. గంజాయి మత్తు పదార్థాలు సేవించే వ్యక్తులు మానసికంగా కృంగిపోతారని నాడీ వ్యవస్థ మొత్తం దెబ్బతిని ఆరోగ్యం క్షీణించిపోతుందని తెలిపారు. జీవితంలో విద్యార్థి దశ చాలా కీలక మైనదని యువత విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లి దండ్రులు కన్న కలలను సాకారం చేయాలన్నారు. ఉపాధ్యాయుల సలహాలు సూచనలు పాటిస్తూ చక్కగా చదువుకొని దేశానికి గొప్ప పేరు తీసుకు రావాలని సూచించారు .తల్లిదండ్రులు సైతం తమ పిల్లల వ్యవహార శైలిని పరిశీలిస్తూ ఉండాలని మత్తు పదార్థాలు అలవాటు పడకుండా చర్యలు చేప ట్టాలన్నారు . ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హరిప్రియ అంజయ్య గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ సకినాల రాజు, అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బ ంది తదితరులు పాల్గొన్నారు.



## మహిళ శక్తి యూనిట్లు నెలకొల్పేందుకు కృషి చేయాలి

**సూర్య జగిత్యాల**

రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘాల ఆర్థిక బలోపేతానికి మహిళ శక్తి అనే కార్యక్రమం ద్వారా వివిధ యూనిట్ల ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని, అందుకోసం గ్రామ సమాఖ్య సభ్యులు,ఐకేపీ సిబ్బంది కృషి చేయాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ విజయలక్ష్మి అన్నారు. జగిత్యాల మండల ఐకేపీ కార్యాలయంలో రూరల్%ం%అర్బన్ మండలాల మండల సమాఖ్య సమావేశం బుధవారం నిర్వహించారు. మహిళ సంఘాల వారు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం మహిళ శక్తి క్యాంటీన్లు,ఈవెంట్ మేనేజ్మెంట్,హెూం ఫుడ్ యునుట్లు,మిల్క్ ఆవుట్లెట్ కేంద్రాలు, పాడి గేదెల కొనుగోలు ,మీ సేవా కేంద్రాలు, పెరటి కోళ్ల పెంపకం, కుట్టు కె%శీ%ద్రాలు,ఎంటర్ ప్రయిజేష్,పి.య%శీ%.ఎఫ్.యం.ఇ తదితర యూనిట్ల ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందుకోసం బ్యాంక్ లింకేజీ,స్త్రీ నిధి రుణాలు అందివ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే టార్గెట్ ప్రకారం బ్యాంక్ లింకేజీ రుణాలు,శ్రీనిధి రుణాలు ఇప్పించాలని, ఎప్పటికప్పుడు పుస్తకాల నిర్వహణ చేయాలని అన్నారు. డిపియం వెంకటేశం,ఎపియం వి.గంగాధర్,డి.యం. జి.దేవయ్య, సి సి లు గంగారాం, సాగర్,రవీందర్,శ్రీనివాస్,మరియా,స్త్రీ నిధి మేనేజర్లు రాణి,సాహిత్య,సమాఖ్య అధ్యక్షురాలు యం. సత్తవ్వ,కార్యదర్శి శ్రీలత,పలువురు గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు,సిబ్బంది తదితరులు హాజరయ్యారు

## మున్సిపల్ వైస్ చైర్మన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోబీడీ కార్మిక సంఘమునకు చెందిన ఖాళీ స్థలంలో మున్సిపల్ సిబ్బందితో బేస్మెంట్ గోడను కూల్చిన మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్ పై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ నేతలు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ, బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసి కోరుట్ల సబ్ కలెక్టర్కు , మున్సిపల్ కమిషనర్ తిరుపతికి వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఐ నేతలు మాట్లాడుతూ 1976 సంవత్సరంలో సిపిఐ నేత బీడీ కార్మిక సంఘం జాతీయ నాయకునీఆధ్వర్యంలో సర్వేనెంబర్ 15 71 కోరుట్ల లో ఏడు గుంటల స్థలాన్ని పార్టీ ప్రజా కార్మిక సంఘాల అవసరాల నిమి తం ఖరీదు చేసినారు. అట్టి స్థలం ఇప్పటివరకు పార్టీ ఆధీనంలో ఉంది అచట పార్టీ జెండా గద్దె నిర్మించి మేడే కార్మిక ఉత్సవాలు కార్యక్రమాలు జరుపుతున్నాం .ఆ స్థలము అన్యాక్రాంతం అవుతున్న దృష్ట్యా తలాన్ని కాపాడుటకు పడమర రోడ్డు దక్షిణ రోడ్డు కిరువైపులా సిమెంటు రోడ్డు డ్రైనేజీ వెనుక ఆనుకొని ఉన్న సొంత స్థలంలో తాత్కాలికంగా బండరాయితో బేస్పేట్ నిర్మించడం జరిగింది. ఈ విషయం స్థానిక మున్సిపల్ కమిషనర్ కి కూడా పూర్తి వివరాలు తెలపడం జరిగింది. ఈనెల 24 సోమవారం రోజున ఎలాంటి నోటీసు లేకుండా పార్టీ నేతలను సంప్రదించకుండా వైస్ చైర్మన్ తప్పుడు సమాచారంతో మున్సిపల్ సిబ్బంది కూల్చివేసినారు. తప్పుడు సమాచారం ఇచ్చిన వైస్ చైర్మన్, మున్సిపల్ సిబ్బందిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని జరిగిన దానికి నష్టపరిహారం చెల్లించాలని లేదా ఆ బేస్మెంట్ నిర్మాణం చేసి ఇవ్వాలని సిపిఐ నేతలు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, చెన్న విశ్వనాథం ,ములుగురి హనుమంతు, బీడీ కార్మిక సంఘం జిల్లా నేతలు సుతారి రాములు ,శ్రీ గాద దేవదాస్, వెన్న మహేష్ ,ఉస్మాన్ బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## మేడిపల్లి సత్యం ను పరామర్శించిన బిజెపి నాయకులు

**సూర్య మల్యాల**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మల్యాల మండల బిజెపి నాయకులు బుధవారం మధ్యాహ్నం పరామర్శించారు సత్యం సతీమణి రూపా దేవి ఆరు రోజుల క్రిందట మరణించిన నేపథ్యంలో అయనను బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు ఎంపీటీసీ సంఘాని రవి గాజుల మల్లేశం పిల్లి రాజశేఖర్ ఓదార్చారు రూపా దేవి చిత్రపటానికిశ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## అంగన్వాడీ టీచర్ల పై అదనపు పనుల భారం తగ్గించండి

### - ప్రభుత్వానికి అంగన్వాడీ టీచర్ల వినతి

**సూర్య - కథలాపూర్**



అంగన్వాడీ టీచర్ల పై రాష్ట్ర ప్రభుత్వం అదనపు పనుల భారాన్ని తగ్గించాలని అంగన్వాడీ టీచర్ల మండల అధ్య క్షురాలు సునీత కోరారు. బుధ వారం మండల కేంద్రంలో విలేకరుల సమా వేశంలో మాట్లా డుతూ బి ఎల్ వో, మిషన్ భగీరథ, ప్రభుత్వ పనులు అప్పజెపుతూ అధికారులు మా పై వొత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. దీని వల్ల మేము మానసికంగా, ఆరోగ్య పరంగా మా పనులు సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నామని వాపోయారు. పైగా కలిగోట-1,కథలాపూర్ -1,ఊటు పల్లి గ్రామాల్లో అంగన్వాడీ టీచర్లు పోస్టులు, భూషణరావు పేట -1, గంభీర్ పూర్ -1-3, పోషానిపేట -1, తాండ్రియాల -1-2, తుర్తి, దూలూర్ -2, బొమ్మేన-2, పెగ్గెర్ల -1, సిరికొండ -1, తక్కళ్ళపల్లి -1, కలిగోట-1, కథలాపూర్ -1, ఊటుపల్లి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలలో ఆయాల పోస్టులు ఖాళీగా ఉండడంతో అంగన్వాడీ టీచర్ల మీద పని భారం పడడమే కాకుండా ప్రైవేటు ఆయాలకు తమ జీతంలోంచి చెల్లిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే చొరవ చూపి పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ప్రైవేటు ప్లే స్కూల్ లకు ప్రభుత్వం అనుమతులను రద్దు చేస్తే మా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల అంగన్వాడీ టీచర్ల ఉపాధ్యక్షురాలు వనిత, కార్యదర్శి ప్రతిభ, టీచర్లు నన్నపు లక్ష్మీ, సుజాత, ఈశ్వరి భాయి, స్వరూప, ఆయమ్మ హుస్సేన్ భీ తదితరులు ఉన్నారు.

## ఘనంగా తాతమ్మ బోనాలు

**సూర్య మల్లాపూర్**

మండల కేంద్రంలోని శాలివాహన సంఘం ఆద్వర్యంలో తాతమ్మ బోనాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని డప్పు చప్పుల్లతో ఊరేగింపుగా బయలుదేరారు. చిన్నారుల నృత్యాలు చేస్తూ ఎంతగానో అలరించారు. శాలివాహనుల తోలి బోనాన్ని తాత అమ్మ ఆలయంలో సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, మండల నాయకులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ....

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా, వర్షకొండ,కోమటి కొం డా పూర్, ఏర్ద%శీ%డి, మూల రాంపూర్,భర్తీపూర్, వేములకుర్తి, తిమ్మాపూర్, గోధుర్, ఇబ్రహీం పట్నం, కోజన్ కొత్తూర్ గ్రామా లలోని 28 మంది లబ్ధిదారులకు 2,803,248/- రూపాయల చెక్కులు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కంఠం భారతి రమేష్ ,ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్ ,వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి ,మండల అధ్యక్షులు ఎల్లాల దశరథ్ రెడ్డి, నాయకులు నేమూరి సత్యనారాయణ, జె.డి సుమన్ ,ఎలేటి చిన్నారెడ్డి మాజి సర్పంచులు, ఎంపీటీసీలు,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ అనర్థాలపై అవగాహన కల్పించాలి

**- పెద్దపల్లి ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి డాక్టర్ డి.హేమంత్ కుమార్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాల గురించి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని పెద్దపల్లి ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి డాక్టర్ డి. హేమంత్ కుమార్ అన్నారు. బుధవారం పెద్దపల్లి ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి డాక్టర్ డి. హేమంత్ కుమార్ అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి సమీకృత జిల్లా కలెక్టరేట్ వరకు నిర్వహించిన ర్యాలీలో అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ, డ్రగ్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ



నిర్వహించారు అధికారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కునారం రోడ్డు వద్ద అధికారులు, విద్యార్థులు డ్రగ్స్ వినియోగాన్ని వ్యతిరేకిస్తూ మానవహారం నిర్వహించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలను పెద్దపల్లి ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి డాక్టర్ డి. హేమంత్ కుమార్ ఈ సందర్భంగా వివరించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. మాథక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులలో, ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. డ్రగ్స్ ను అరికట్టడంలో ప్రభుత్వానికి మనమంతా బాధ్యత గల పౌరులుగా పూర్తి స్థాయిలో సహకారం అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.శ్రీనివాస్, ఏ.సి.పి. క్రిష్ణ, సి.ఐ. క్రిష్ణ, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ ఆర్. మహిపాల్ రెడ్డి, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్, జిల్లా న్యాయ సేవాధికార, పోలీస్, ఎక్సైజ్, సంబంధిత అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కాల్వ శ్రీరాంపూర్ ,ఓదెల మండలాల్లో ఆ శాఖ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం జరిగింది. ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. గత ప్రభుత్వాలలో ఎలాంటి సమస్య లు అయితే ఉన్నాయో అవే సమస్యలు ఇంకా ఉన్నాయన్నారు. పేద, మధ్యతరగతి గ్రామీణ విద్యార్థులు అనేక మంది ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారని, పరిస్థితులకు భయపడి వారి తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేట్ స్కూల్లో చదివించడానికి మొగ్గు చూపుతున్నారన్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పేద మధ్య తరగతి కుటుంబాలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రి నియామకం చేసి, గత ప్రభుత్వాల తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకుండా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్య క్రమంలో నాయకులు సిద్ధార్థ, ఆదిత్య, చందు, రాజు, రవితేజ, పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనే పోలీసుల ప్రధాన లక్ష్యం.

**- కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మాదక ద్రవ్యాల నిర్మూలనే పోలీసుల ప్రధాన లక్ష్యమని కాల్వశ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్ అన్నారు.కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దినోత్సవం సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు యువతలచే గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎస్సై ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ యువత తమ శక్తియుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా చేసుకోకూడదని ఒక్కసారి డ్రగ్స్ వాడినా అది వ్యసనంగా మారే ప్రమాదం ఉందన్నారు. యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, అందమైన జీవితాన్ని డ్రగ్స్ కు అలవాటు పడి అందమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు. గంజాయి సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయని, అదే కాకుండా ఆత్మహత్యల ఆలోచనలు కలుగుతాయని తమకు తామే గాయపరచుకోవడం తో పాటు ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాల వంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులు ప్రధానంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సూచనలు, సలహాలు పాటిస్తూ ఉన్నత స్థాయిలో స్థిరపడిన వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. డ్రగ్స్ సేవిస్తున్న, విక్రయిస్తున్న వారి సమాచారం పోలీసులకు అందిస్తే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి అక్రమ రవాణా,సరఫరా ,విక్రియంచే వారిపై కేసులు నమోదు చేసి జైలు కు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నీలిమ, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కునారంలో రోగ నిరోధక శక్తిపై అవగాహన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామపంచాయతీ లో రోగ నిరోధక శక్తిపై అవగాహన కార్య్ర కమం నిర్వహించారు. ఈ కార్య క్రమ ంలో ఎంపీడీవో రామ్మోహన చారి పాల్గొని మాట్లాడారు. ఈ సంద ర్భంగా మౌనిక అనే గర్భస్థ స్త్రీని ఆరోగ్యం, ఆహార అలవాట్లపై అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాల వద్ద లభించే పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో మేలు చేస్తుందని వివరించారు. గర్భిణీ స్త్రీ కి గర్భస్థ దశలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆహార నియమాలు, వ్యాయా మాలు, యోగా ,ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య ఆరోగ్య సౌకర్యాలు, వ్యక్తిగత ఆరో గ్యము, పరిసరాల పరిశుభ్రత, ప్రసవ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై విశ్లేషంగా ప్రస్ఫుటంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య విస్తరణ అధికారి ఆరెల్లి లక్ష్మణ్, హెల్త్ అసిస్టెంట్ బి కవిత, దొడ్ల పద్మ,దొడ్ల సంధ్యారాణి, గూళ్ళ శారద ఆశ తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ స్రవంతి శ్రీనివాస్ అధ్యక్షత బుధవారం నిర్వహించిన సర్వ సభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. చివరి సమావేశం కావటం తో ప్రజా సమస్యల పై చర్చ కొనసాగలేదు. కొన్ని శాఖలకు సంబంధించిన అధికారులు గై హాజరు అయ్యారు. ప్రజా సమస్యలపై చర్చించవలసిన నాయకులు అధికారులు రాకపోవడంతో గ్రామాల అభివృద్ధి ఎలా జరుగుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎంపిటిసి ఎడెల్లి శంకర్ గ్రామంలో కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు లేక లూజు లైన్ల ను సరి చేయాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామ్మూర్తి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీవో సుదర్శన్, ఏవో అలివేణి ఏపీవో రమేష్ బాబు సింగిల్ విండో చైర్మన్లు నరసింహారెడ్డి ,సంపత్,సీనియర్ అసిస్టెంట్ రామ్మోహన్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్లకు జరిమానాలు....

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి పట్టణంలోని బార్ అండ్ రెస్టారెంట్లను మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించి నాణ్యత మరియు పరిశుభ్రంగా లేని పలు రెస్టారెంట్లకు 5,000 రూపాయలు జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు డి.రమాకాంత్,పి.అనిల్ కుమార్,లక్ష్మీ నర్సయ్య ,సానిటరీ ఇన్స్పెక్టర్ రాంమ్మోహన్ రెడ్డి , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య - సుల్తానాబాద్**

విద్యారంగం అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు అన్నారు. బుధవారం మండలం లోని కదంబాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల చదువుతున్న విద్యార్థులకు గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు ముద్దసాని సుధీర్ రెడ్డి సమకూర్చిన బ్యాగులు, నోట్ బుక్కులను ఎమ్మెల్యే విజయ రమణారావు విద్యార్థులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పెద్దపల్లి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ గురుకుల విద్యాలయాన్ని నెలకొల్పనున్నట్టు చెప్పారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా కొడంగల్, మధిర నియోజకవర్గాలలో నెలకొల్పడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ప్ పేర్కొన్నారు. 10వేల టీచర్ పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి పాఠశాలలో మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేయడమే కాకుండా, భవనాల మరమ్మత్తులు చేపట్టడం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ముద్దసాని సుధాకర్ రెడ్డి, స్థానిక నాయకులు ముద్దసాని సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి డ్రగ్స్ వాడి విద్యార్థుల జీవితాలను నాశనం చేసుకోకండి

**- ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు**

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నందు ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నుండి అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు, ప్రజలకు గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మధుసూదన్ రావు మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడిచి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చి భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎస్సై కోరారు. గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు వాడడం ద్వారా అఘాయిత్యాలకు పాల్పడి ఎందరో యువకులు జైలు పాలై జీవితాలు నాశనం చేసుకున్నారని అందుకోసమే డ్రగ్స్ వాడకుండా సన్మార్గంలో నడిచి విద్యార్థులు తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని అన్నారు. అశోక్, రమేష్, రవీందర్, బన్సులాల్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనుక్షణం, భద్రతతో విధులు నిర్వహించాలి

**-సేఫ్టీ జిఎం కె.గురవయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**

అనుక్షణం, భద్రతతో విధులు నిర్వహించాలని కార్పొరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె. గురవయ్య అన్నారు. బుధవారం ఏ.ఎల్.పీ గనిని సేఫ్టీ జనరల్ మేనే జర్ కె. గురవయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా వారు ఏ.పి.ఏ జీ.ఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ఆర్.జి. రీజియన్ సేఫ్టీ జి.ఎం కె.హెచ్. ఎన్.గుప్తా లతో పాటు సంబంధిత అధికారులతో జరిగిన సమావేశం లో లాంగ్ వాల్, బోల్టర్ మైనింగ్ పని తీరుపై చర్చించారు. ఆనంతరం 3 సిమ్ పంచ్ ఎంట్రీ పనులను మరియూ లాంగ్‌వాల్ యొక్క పురోగతిని పరిశీలించి భద్రత పరంగా తీసుకోవాల్సిన చర్యలపై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుక్షణం, భద్రతతో విధులు నిర్వహించాలని, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని అందుకు కావలసిన ప్రణాళికలను, చర్యలను చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వర రావు, ఏరియా భద్రత అధికారి సి.హెచ్. వెంకట రమణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం,ఎస్ఓఎం కె. జనార్ధన్ లతో పాటు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మిషన్ పరివర్తన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకం వల్ల మన ఆరోగ్యం పాడవడంతో పాటు చట్టప్రకారం శిక్షార్హులమవుతామని అన్నారు. గంజాయి, డ్రగ్స్, మొదలగు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి చిన్నతనం నుంచి పిల్లలకు అవగాహన కల్పించాలని అన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను పోషించాలని, మాదక ద్రవ్యాలను వినియోగిస్తున్న వారి సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు మనసు ఉండాలని అన్నారు జిల్లాలో ఉన్న ప్రతి జూనియర్, ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలో డ్రగ్స్, గంజాయి మొదలగు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను, చట్ట ప్రకారం పడే శిక్షలను వివరిస్తూ అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. డ్రగ్స్, గంజాయి వినియోగం వల్ల లివర్, కిడ్నీ, నరాల వ్యవస్థ పూర్తిగా దెబ్బ తింటుందని, డ్రగ్స్ కు అలవాటు పడిన వారు అధికంగా నిరాశ నిస్పృహలకు లోనుకావడం, ఆత్మహత్య ఆలోచనలు రావడం, అసాధారణమైన ప్రవర్తన కలిగి ఉండటం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ తెలిపారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞను అదనపు కలెక్టర్ చేయించి, మాదక ద్రవ్యాలకు నో చెప్పండి అనే పోస్టర్ ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. అంతకుముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ పాడిన పాటలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ ఆర్. మహిపాల్ రెడ్డి, జిల్లా యువ జన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్, పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గొన్నారు.






## మాదక ద్రవ్యాల నివారణకు అందరూ కృషి చేయాలి

### - వేములవాడ పట్టణ సీఐ: వీర ప్రసాద్

### - వేములవాడ రూరల్ సీఐ : శ్రీనివాస్

సూర్య, వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం-రవాణా వ్యతిరేక దినోత్స వాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు,వేములవాడ పట్టణ, రూరల్, బోయినిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో గతంలో గంజాయి సేవిస్తూ, పట్టుబడిన వారికి వారికి, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వేములవాడ పట్టణ,రూరల్ ఇన్స్పెక్టర్లు వీరప్రసాద్,శ్రీనివాస్ లు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, అలాంటి యువత మద్యానికి, మాదకద్రవ్యాలకు బానిసై మీ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను వివరించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ మారుతి,బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పృథ్వీధర్ గౌడ్,యువత,తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

సూర్య, హుజురాబాద్

దేశ భవిష్యత్తుకు వెన్నముకగా ఉండే యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హుజురాబాద్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మారకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యువత మత్తుకు బానిసైతే అతని భవిష్యత్తు పూర్తిగా అంధకారం అవుతుందని అన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. దీనికి బానిస అయితే ఆరోగ్యం పాడవ్వడమే కాకుండా చట్ట ప్రకారం శిక్షలు పడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై టి వినోద్, హుజరాబాద్ ఎస్సై సాంబయ్య గౌడ్, కాకతీయ జూనియర్ కళాశాల డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి ,హెడ్ కానిస్టేబుల్ ముకుంద రెడ్డి పోలీసులు కార్తీక్ బి సంతోష్ రాజశేఖర్ రమేష్ జి రమేష్ శృతి స్రవంతి దేవేందర్ తిరుపతి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై చర్యలేవి

సూర్య, హుజురాబాద్.

హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందు నిర్మించిన అక్రమ కట్టడాలకు బాధ్యులైన వారిపై అధికారులు ఏం చర్యలు తీసుకున్నారు తెలపాలని ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చి వేయడం సంతోషకరమని కానీ ఆ నిర్మాణాలు చేసిన వారిపై ఏం చర్యలు తీసుకున్నారో , నిర్మాణాల వద్ద ఉన్న లక్షలాది రూపాయల విలువైన సామాగ్రిని మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు.

## జిడికె-1, 3 బొగ్గు గనిలోకి ఆరు నూతన ఎస్.డి.ఎల్ యంత్రాలు

### -పూజా కార్యక్రమంలో పాల్గొన్న జిఎం చింతల శ్రీనివాస్

సూర్య-గోదావరిఖని:



సింగరేణి సంస్థకు చెందిన జిడికె-1, 3 బొగ్గు గనిలో ఆరు నూతన ఎస్.డి.ఎల్ యంత్రాలతో బొగ్గు వెలికితీత పనులు చేపట్టనుండడంతో, ఆ యంత్రాలకు బుధవారం ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ యంత్రాలను భూగర్భ గనిలోకి అధికారులు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ గతంలో ఉన్న జిడికె-1, 3 ఇంక్లయిన్ లోని యంత్రాల జీవితకాలం ముగిసిపోవడంతో నూతన ఎస్.డి.ఎల్ యంత్రాలను ఒక్కొక్కటి సుమారు రూ.60 లక్షల వ్యయంతో కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ యంత్రాల ద్వారా భవిష్యత్తులో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకతలకు ఏటువంటి ఆటంకం జరగకుండా ఉండాలని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆలాగే ఈ యంత్రాల ద్వారా రక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తి లక్ష్యాలు అధిగమించాలని అధికారులను, ఉద్యోగులను కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం రాంమోహన్, ఏరియ ఇంజనీర్ డి.వెంకటేశ్వర్ రావు, ఏజెంట్ బి.సైదులు, ఎజిఎం(పర్సనల్) సిహెచ్.లక్ష్మీనారాయణ, ఏరియా రక్షణ అధికారి బైద్య, ఇతర అధికారులు రమేష్, కిరణ్ బాబు, శ్రావణ్ కుమార్ గుర్తింపు సంఘం ఏఐటియుసి డిప్యూటి జనరల్ సెక్రటరి ఎల్లా, బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, నాయకులు, స్వామి, జాయింట్ సెక్రటరి రంగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విరక్తి చెంది ఉరి వేసుకొని మృతి చెందిన వ్యక్తి

సూర్య శంకరపట్నం

కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ, జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేనప్పుడు మంగళవారం నాడు ఇంట్లో ఉన్న ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మరణించిన వ్యక్తి వివరాలు తెలిపిన ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి, కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం పరిధిలోని తాడికల్, గ్రామానికి చెందిన కచ్చకాయల సంపత్ (40) గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ, జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఇంట్లో ఉన్న ఫ్యాన్ కు నైలాన్ తాడుతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి భార్య కచ్చకాయల తిరుమల బుధవారం కేశవపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సంఘటన తాడికల్ గ్రామంలో విషాద ఛాయలు చోటుచేసుకున్నాయి.

## పాఠశాలల బంద్ విజయవంతం

సూర్య, కోరుట్ల టౌన్



అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విద్య సంస్థల బంద్ బుధవారం విజయవంతం అయిందని ఏబీవీపీ కోరుట్ల నగర కార్యదర్శి మాడవేని సునీల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, గత ప్రభుత్వాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నాయో అవే సమస్యలు ఇంకా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గంగసాగర్, నితీష్ కుమార్, లవన్, మాసం వినయ్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పాలఉత్పత్తి దారుల సంఘం కార్యవర్గానికి సన్మానం...శుభాకాంక్షలు

### - కాంగ్రెస్ పార్టీ రూరల్ మండలాధ్యక్షులు : వకులాభారణం శ్రీనివాస్

సూర్య, వేములవాడ రూరల్

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి గ్రామంలో బుధవారం పాల ఉత్పత్తిదారుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎన్నికైన రోమాల కాశీరాం, డైరెక్టర్లుగా ఎన్నికైన 9 మంది సభ్యులను కాంగ్రెస్ పార్టీ రూరల్ మండలం అధ్యక్షులు వకులాభారణం శ్రీనివాస్ ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పాలకుర్తి పరశు రాములు,ఎంపిటిసి బొడ్డు రాములు, శంకరవ్వ,నాయకులు రోమాల ప్రవీణ్ కుమార్,సంపత్, రణధీర్,సంజీవ్,మల్లయ్య శంకరయ్య,తదితర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్డు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కౌన్సిలర్ గూడూరి లక్ష్మీ-మధు

### - గడపగడపకూ ఉచిత శుద్ధ జలాలు పంపిణీ దిశగా...

### - "వాటర్ ప్లాంట్" ప్రారంభం

### - 25 వ వార్డు కౌన్సిలర్ : గూడూరి లక్ష్మీ-మధు దంపతులు

సూర్య, వేములవాడ టౌన్



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధిలోని 25 వ వార్డు కౌన్సిలర్ గూడూరి లక్ష్మీ-మధు దంపతులు వార్డు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గడపగడపకూ ఉచిత శుద్ధ జలాలను అందించాలనే సదుద్దేశ్యంతో బుధవారం వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ లక్ష్మీ-మధు మాట్లాడుతూ నా రాజకీయ పరంగా నన్ను ఆదరించి, సహకరిస్తున్న నా వార్డు ప్రజలకు ఉచితంగా మంచినీరు(శుద్ధ జలం) అందించాలని,ఈ అవకాశాన్ని 25 వ వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వార్డు కౌన్సిలర్ గూడూరి లక్ష్మీ-మధు దంపతులు వెల్లడించారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన డిఎఓ

సూర్య వెల్గటూర్



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని లక్ష్మీ శ్రీనివాస,కృష్ణ సాయి,వెల్గటూర్ సొసైటీని బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి బి.వాణి అకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా, కాంప్లెక్సు,ఎరువుల నిల్వ,అమ్మకాలు ఈ పాస్ యంత్రంలో నమోదు వివరాలు, దుకాణం,గోధా0లోని ఎరువులు,పురుగుల మందుల నిల్వలను ఆమె పరిశీలించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు పంపిణీ చేయాలని సూచించారు.అమ్మకాలు జరిపిన వెంటనే ఆన్లైన్ లో పొందుపరచలని ఆదేశించారు.అనంతరం గొడిసెలపేట గ్రామంలోమహిళ రైతులకు పంటలలో విత్తన శుద్ధి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆమె వెంట ఎఈఓ అయ్యోరీ వినోద్ ఉన్నారు.

## ఏబీవీపీ పిలుపుమేరకు విద్యాసంస్థలు బంద్.

సూర్య ఓదెల

అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బుధవారం ఓదెల మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల మూసివేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురు ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని గత ప్రభుత్వం లో ఎలాంటి సమస్యలు అయితే ఉన్నాయో అవి మళ్లీ పునరావృతం అవుతున్నాయని అన్నారు. పేద, మధ్యతరగతి పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో పరిస్థితులకు భయపడి చాలామంది ప్రైవేట్ పాఠశాలలో చదివించడానికి మొగ్గు చూపుతున్నారని, దీన్ని ఆసరా చేసుకున్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా విద్యాసంస్థలలో బుక్స్ అమ్మడం, విద్యాసంస్థల పేరు పై బుక్స్ ప్రింట్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని, అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆయన వాపోయారు. విద్యాసంస్థల్లో అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలని అలాంటి పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు సిద్ధార్థ ,ఆదిత్య, చందు, రాజు ,రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కు పాదం

**-ఒకే రోజు అక్రమంగా ఇసుక తరలిస్తున్న 12 మందిపై కేసు నమోదు.**

**-ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కేసులతోపాటు వాహనాలు సీజ్ - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరిక**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ ఇసుక రవాణా పై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. బుధవారం ఒక్కరోజే అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడుతున్న 12 మందిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటన విడుదల చేస్తూ అక్రమ ఇసుక రవాణా దారులపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వాహనాలను గుర్తించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అక్రమ ఇసుక రవాణాలో రెండు సార్ల కన్నా ఎక్కువ సార్లు వాహనాలు పట్టుపడితే వాహనాల జప్తు చేసి జిల్లా మైనింగ్ శాఖ అధికారులకు అప్పజెప్పడం జరిగుతుందన్నారు. వ్యవసాయ



పనుల కోసం సబ్సిడీలో తీసుకున్న ట్రాక్టర్ లతో వ్యవసాయ పనులు కాకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ పట్టుబడితే ట్రాక్టర్లు సీజ్ చేసి వాటియెక్క సబ్సిడీ రద్దు చేయుటకోసం సిపార్సు చేస్తామని ఎస్పీ వెల్లడించారు. బుధవారం అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేసే చర్యల్లో భాగంగా ముస్తాబద్ ,ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ల పరిధిలో 8 వాహనాలు గుర్తించి వాటిని సీజ్ చేయడంతో పాటు 12 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్పి తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ సంవత్సరం అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న 163 మందిపై కేసులు నమోదు చేసి 161 వాహనాలు సీజ్ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.తరచూ అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై 14 కేసులల్లో 21 మందిని రిమాండ్ చేయడం జరిగిందన్నారు. అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకొని, అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్న ఆయన, ఇసుక అక్రమ రవాణాలో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సంబంధం ఉన్న వ్యక్తుల పై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

## చొప్పదండిఎమ్మెల్యే సత్యం కు మనోహర్ రెడ్డి పరామర్శ

**సూర్య, వేములవాడ టౌన్**



కరీంనగర్ జిల్లా,చొప్పదండి నియోజక వర్గం శాసనసభ్యులు మేడి పల్లి సత్యం సతీమణి "రూపా దేవి" ఇటీవల స్వర్గస్థులైన నేపథ్యంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మనోహర్ రెడ్డి వెంట అంజనీ ప్రసాద్,మహిపాల్ రెడ్డి,అనిల్ రావు,కిరణ్ రావు,కిషన్ రెడ్డి, జీవన్ రెడ్డి,రాజు,లడ్డు తదితరులు ఉన్నారు.

## మాదకద్రవ్యాలు అలవాటైతే భవిష్యత్తు నాశనం

**- గంభీరావుపేట ఎస్సై బి రామ్మోహన్..**

**సూర్య గంభీరావుపేట**



యువత మాదకద్రవ్యాలకు అల వాటు పడితే బంగారు భవిష్యత్తుతో పాటు దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని గంభీరావుపేట ఎస్సై బి. రామ్మోహన్ పేర్కొన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం కేజీ టు పీజీ క్యాంపస్ లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే మాదకద్రవ్రా లకువ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కేజీ టు పీజీ క్యాంపస్ నుండి ప్రధాన రహదారి గుండా తెలంగాణ స్తూపం వరకు భారీ ఎత్తున విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ మాదకద్రవ్యాలు సేవించిన కలిగి ఉన్న చట్టప్రకారం నేరమని, విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు.యువత గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత రోడ్డు ప్రమాదాలు కేసులలో ఇరుక్కొని కుటుంబాలకు తీరని దుఃఖాన్ని మిగల్చకూడదని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు కు అలవాటు పడిన సప్లై చేసిన 100 నంబర్ లేదా పోలీస్ వారికి తెలియజేయాలని వివరాలు చెప్పిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ర్యాలీకి సహకరించిన కళాశాల, ఉపాధ్యాయులకు విద్యార్థులకు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను పరామర్శించిన కొండూరి గాంధీబాపు

**సూర్య గంభీరావుపేట**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి ఇటీవల ఆత్మహత్య చేసుకొని మరణించగా బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండూరి గాంధీ బాపు శాసనసభ్యులు మేడిపల్లి సత్యంతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.



## ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల బంద్ విజయవంతం

**సూర్య. ఇల్లంతకుంట**

ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల బంద్ ఏ బి వి పి పిలుపు తో బుధవారం విజయవంతం అయింది.ఈ సందర్భంగా ఎబివిపి మండల కన్వీనర్ కూనబోయిన ప్రవీణ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దందాను అరికట్టడంలో విఫలమైన ప్రభుత్వ%శీ% విఫలమైందని విమర్శ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేస్తు,డీఈవో ఎంఈఓ పోస్టులు భర్తీ చేయక పాఠశాల విద్య పర్యవేక్షణ ఎలా సాధ్యమో ప్రభుత్వం సమాధానం చెప్పాల్సి వుందన్నారు. ప్రైవేటు, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలల్లో అక్రమంగా లక్షలకు, లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపైన కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలని, నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో బుక్స్, యూనిఫామ్స్ అమ్ముతున్న యాజమాన్యాలపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 24 వేలకు పైగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు అన్ని భర్తీ చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్ మరియు స్కావెంజర్లను నియమించాలి.విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఏబీవీపీ నాయకులు అబిలాష్, సాయి, అశోక్, పర్శరాములు, మణిదీప్, సమీర్,కార్యకర్తలు పాల్గొన్నారు

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**సూర్య చందుర్తి**



మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని చందుర్తి సి ఐ వెంకటేశ్వర్లు అన్నారు, అంతర్జాతీయ మాదక దవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలో బుధవారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని డ్రగ్స్ వల్ల అనేక అనర్థాలు ఏర్పడతాయని అన్నారు డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పోలీస్ శాఖ కఠినంగా ఉందని అన్నారు యువత మంచి మార్గంలో నడిచి ముందుకు సాగాలని అందుకు పోలీస్ శాఖ సహకారం ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై శ్రీకాంత్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం అధ్యాపకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సాహితీ సమితి ఆధ్వర్యంలో నాడు నేడు పుస్తకావిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా సాహితీ సమితి ఆధ్వర్యంలో కరీంనగర్ కవులు నాడు నేడు పుస్తక ఆవిష్కరణ నిర్వహించారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కవులందరినీ పరిచయం చేస్తూ ముద్రించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.సిరిసిల్ల జిల్లా సాహితీ సమితి అధ్యక్షులు డాక్టర్ జనపాల శంకరయ్య అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్ కార్య నిర్వహణలో జరిగిన సమావేశంలో డాక్టర్ జనపాల శంకరయ్య మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి సాహితీవేత్త తెలుగు విశ్వవిద్యాలయ పూర్వ కులపతి ఆచార్య అనుమాండ్ల భూమయ్య సంపాదకులుగా, కరీంనగర్ కవులు నాడు నేడు100 కవితలతో సమకూర్చిన ఈ గ్రంథాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కవులు ఇందులో జీన వల్లభుడు,వేములవాడ భీమకవి,మొదలుకొని మామిడిపల్లి సాంబశివశర్మ, ఆచి వెంకటాచార్యులు, డాక్టర్ సి.నారాయణరెడ్డి, తిరుమల శ్రీనివాసాచార్య, వడ్డేపల్లి కృష్ణ, నలిమల భాస్కర్, దూడం నాంపల్లి, జూకంటి జగన్నాథం, పత్తిపాక మోహన్,డాక్టర్ జనపాల శంకరయ్య, జక్కని వెంకటరాజు, నమిలికొండ సునీత,సౌమ్య, మొదలైన సిరిసిల్ల జిల్లా కవులకు చోటు దక్కడం సంతోషదాయకం అన్నారు.ముఖ్య అతిథి జూకంటి జగన్నాథం హాజరై మాట్లాడుతూ ప్రాచీన కవుల దగ్గర నుండి నేటి కవుల వరకు పాత కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 100 మంది కవితలతో సొంత ఖర్చులతో పుస్తకాన్ని వెలుగులోకి తెచ్చినందుకు కృతజ్ఞతా పూర్వక నమస్కారము లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు కోడం నారాయణ,ఉపాధ్యక్షులు బూర దేవానందం,రవి,వెంగల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మనవత్వాన్ని చాటుకున్న మన చారిటబుల్ ట్రస్ట్

**- మృతుని దహన సంస్కారాలకు ఆర్థికసాయం అందజేత**

**సూర్య,వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,నాంపల్లి (తెలుగుపల్లె) గ్రామానికి చెందిన దండు సమ్మయ్య ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యం పాలై బుధవారం మరణించాడు. కనీసం ఉండడానికి ఇల్లు కూడా లేని నిరుపేద కుటుంబ నేపథ్యం వీరిది.దహన సంస్కారాలు నిర్వహించడానికి కూడా డబ్బులు లేక మదన పడుతున్నారనే సమాచారం అందుకున్న "మన చారిటబుల్ ట్రస్ట్"సభ్యులు రూ.13,000 నగదు ఆర్థికసాయాన్ని అందజేసి ఉదారతను చాటుకున్నారు. ఈకార్యక్రమం లో మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద చెత్త వేయడం మానుకోవాలి..

**- అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం..**

**- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం..**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చెత్త వేయడం మానుకోవాలని సిరిసిల్ల జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దోసల చంద్రం మండిపడ్డారు. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి దోసల చంద్రం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బొగ్గుల మల్లేశం నాయకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ప్రధాన రహదారిపై అంబేద్కర్ విగ్రహం ముందు చెత్తను స్వయంగా వారే తొలగించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ చుట్టుపక్కల ప్రజలు చెత్తాచెదారం విగ్రహం ముందు వేయడం పద్ధతి కాదని అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇలా జరుగుతుందని మండిపడ్డారు. సఫాయి కార్మికులకు 4నెలల జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచ దేశాలు మహనీయుని కొనియాడుతుంటే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఆయన ఆశయాలు కొనసాగడం లేదని దుయ్యబట్టారు. ఓటు హక్కును కల్పించిన ఘనత అంబేద్కర్ దేనని ప్రతి విగ్రహం దగ్గర 24 గంటలు ఒక హోంగార్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ మాల మహానాడు పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎగదండి స్వామి మండల అధ్యక్షుడు లక్కం బాబు దోసల వెంకట్ రాజం టెకుమల్ల బాలయ్య రామచంద్రం పాల్గొన్నారు.



# డ్రగ్స్, గంజాయి నివారణకు జిల్లా పోలీసు శాఖ పటిష్ట చర్యలు..

## - ప్రజల భాగస్వామ్యంతో గంజాయి రహిత జిల్లాగా మార్చడమే మా లక్ష్యం - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాల నివారణకు జిల్లా పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపట్టిందని, ప్రజల భాగస్వామ్యంతో గంజాయి రహిత జిల్లాగా మార్చడమే తమ లక్ష్యమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ కొత్త బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించడం జరిగింది. మాదకద్రవ్యాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞ చేశారు. అనంత రం %జీచీఖ% ఇంజనీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమమ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రపంచ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం ను పురస్కరించుకొని డ్రగ్స్ కు యువత బానిస కావద్దు- బంగారు భవిష్యత్తును నాశనం



చేసుకోవద్దని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ యువతకు ఉద్బోధించారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణ మాల పై అవగాహన చేయడంతో పాటు వినియె ాగించడం వల్ల కలిగే నష్టాలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర వ్రహించడం జరుగుతుందని, పోలీస్ కళ ాబృందం జిల్లా లో ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై అనునిత్యం దృష్టి ెట్టాలని ప్రవర్తనలో మార్పులు ఎప్పటికప్పుడు గమనిస్తు సరైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. డ్రగ్స్ కు అలవాటు పడిన తర్వాత బాధపడితే ప్రయోజనం లేదని భవిష్యత్తు ను అందకారంలోకి నెట్టిన వారవు తారని అన్నారు. మాదకద్రవ్యాలు అమ్మడం, సేవించడం రెండు నేరమని అన్నారు.నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ ప్రకారం శిక్షార్హులు అవు తారని అన్నారు. చట్టాలు బలంగా ఉన్నాయని తర్వాత బాధపడి లాభం లేదని హితవు పలికారు. జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని వివిధ శాఖల అధికారులతో కలిసిక ్టుగా పని చేసి డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాలుగా మార్చడం జరుగు తుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో అడి షనల్ కలెక్టర్ రాంబాబు , డీఎస్పీ రఘు చంద ్ర, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, రూరల్ సి. ఐ కృష్ణారెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారా యణ, ఎస్. ఐలు ఎక్సైజ్ అధికారులు, ఇతర శాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

## - ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య - సుల్తానాబాద్ 01**

సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి సుమారు 11 కోట్ల రూపాయల నిధులతో త్వరలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 25 లక్షల రూపాయల డిడియుపిఎస్ పి నిధులతో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ను ఎమ్మెల్యే విజయరామారావు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ రమణరావు మాట్లాడుతూ దుకాణ సముదాయంలోని గదులను ఓపెన్ టెండర్ ద్వారా కేటాయించడం జరుగుతుందని, పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు, ఎంపీపీ బాలాజీ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, ఎంపీడీవో దివ్యదర్శన రావు, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంతటి అన్నయ్య గౌడ్, సాయరి మహేందర్



దన్నాయక్ దామోదర్ రావు, శ్రీగిరి శ్రీనివాస్, వెగోళం అబ్బయ్య గౌడ్, కుమార్ కిషోర్, చిలుక సతీష్, పలువురు ఎంపీటీసీలు, పలువురు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ ను నిర్మూలిద్దాం - మంచి భవిష్యత్తును నిర్మిద్దాం.

## - డ్రగ్స్ నిర్ములనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి. -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## - డ్రగ్స్ దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో భారీ అవగాహన ర్యాలీ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

డ్రగ్స్ ను నిర్మూలించి, యువతకు మంచి భవిష్యత్తును నిర్మించే దిశగా ప్రతి ఒక్కరూ కలిసి రావాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు.అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ యువత గంజాయి లాంటి మత్తుపదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు నడుచుకోవాలని కోరారు.సమాజంలో ప్రభుత్వం నిషేధించిన మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటలో యువత,ప్రజలు పోలీసు వారికి సహకరించి కీలక పాత్ర పోషించాలని అన్నారు.జిలాల్లో గంజాయి, డ్రగ్స్ నిర్ములనకు అన్ని కళాశాలలు, పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులతో యాంటీ డ్రగ్స్ క్లబ్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని జిల్లాలోని అన్ని





పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన ర్యాలీలు చేపట్టి పెద్దఎత్తున విద్యార్థులకు,యువతకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం ర్యాలీకి వచ్చిన విద్యార్థులతో ఎస్పీ డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుతామని ప్రతిజ్ఞ చేయించారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కారించుకొని చేపట్టిన ఈ ర్యాలీ పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానం నుండి అంబేద్కర్ చౌరస్తా, నేతన్న చౌరస్తా, గాంధీ చౌక్ మీదుగా తిరిగి జూనియర్ కళాశాల గ్రౌండ్ వరకు కొనసాగింది. మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను తెలియజేస్తూ పోలీసు శాఖ, విద్యార్థినీ విద్యార్థులు రూపొందించిన ఫ్లకార్డులు ,కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు రఘుపతి, మాధుకర్, ప్రవీణ్ కుమార్, ఆర్.ఐ లు యాదగిరి, మాధుకర్, రమేష్,జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి లక్ష్మీరాజాం, జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ,పోలీస్ సిబ్బంది, పలు పాఠశాలల,కళాశాల ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# పగలే వెన్నెలయే...

## - పారిశుద్ధ్య నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం

**సూర్య, వీణవంక**

రాత్రిపూట విద్యుత్ దీపాలు వెలిగి ప్రజలకు చీకటిని దూరం చేయడంలో లైట్లు కీలక పాత్ర పోషిస్తాయి. కానీ పగటిపూట కూడా లైట్లు వెలుగుతుండడంతో ఈ చోద్యం ఏంటని అక్కడి ప్రజలు అధికారులపై వాపోతున్నారు. వివరాల ప్రకారం.... వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వీధిలైట్లను ఆర్పీవేయడం మర్చిపోతున్నారు. ఇంతే కాకుండా సైడ్ డ్రైనేజ్ పారిశుద్ధ్యం లోపం వల్ల కాదు డ్రైనేజీ చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి మురుగునీరు పోకుండా అడ్డుపడుతున్నాయి. దీంతో అక్కడ దోమలు, పాములు, తేళ్ళకు వాటికి నివాసంగా మారాయి. దీంతో గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పాలనలో కనీసం గ్రామాల్లో వసతులను చూడటం లేదు..... ఎప్పుడు వస్తున్నారు..... ఎప్పుడు పోతున్నారు.... అని గ్రామ ప్రజలు వాపోతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని గ్రామాన్ని శుభ్రంగా ఉంచాలని కోరుతున్నారు.





# భూ సేకరణ అభ్యంతరాల పరిష్కారానికి చర్యలు

## - అదనపు కలెక్టర్ జి.వి శ్యామ్ ప్రసాద్ లాల్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మంచిర్యాల -వరంగల్ మధ్య 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై వచ్చే అభ్యం తరాలు, దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులతో సమీక్షిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి ర్యాల- వరంగల్ మధ్య 4 వరుసల గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి పెద్దపల్లి జిల్లాలో 204.46 హెక్టార్ల భూ సేకరణ చేయాల్సి ఉండగా, ముందస్తుగా ఫిబ్రవరి 23, 2024 న 152.26 హెక్టార్ల భూమి నోటిఫై చేసి పబ్లిక్ నోటిస్ 1 జారీ చేశామని, 60 రోజుల గడువు ముగిసిన తర్వాత మే 8, 2024 న పబ్లిక్ నోటిస్ 2 విడుదల చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణం కారణంగా చెట్లు, బావులు, మొదలగు ఆస్తులు నష్టపోతున్నామని, నష్టపరిహారం చెల్లించాలని ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, ఆర్.డబ్ల్యు. ఎస్.,ఆర్.అండ్ బి., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న కొండగట్టుకు రానున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**సూర్య మల్యాల**





ఈనెల 29న ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొండగట్టుకు రానున్నారు.మల్యాల మండలం కొండగట్టు పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు సమాచారం. ఎన్నికల ముందు వారాహి ప్రచారం వాహనాన్ని కొండగట్టు నుండి ప్రారంభించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్లో జరిగిన ఎన్నికల్లో జనసేన అభ్యర్థులు 21మంది ఎమ్మెల్యేలుగా గెలుపొందారు వారితోపాటు పవన్ కళ్యాణ్ భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొంది మొట్టమొదటి సారీ కొండగట్టు ఆంజనేయ స్వామివారికి మొక్కులు చెల్లించేందుకు వస్తున్నారు.

# ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం కాంగ్రెస్..

## - బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్

**సూర్య-పెద్దపల్లి టౌన్**

భారతీయ జనతా పార్టీ జాతీయ శాఖ పిలుప ్రమేరకు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ అధ్యక్షతన ఎమర్జెన్సీ వ్యతిరేక దినం కార్యక్రమం నిర్వహించారు. .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ విచ్చేసి మాట్లాడారు. ఇందిరా గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ హయాంలో అవినీతి జరిగిందంటూ ప్రతిపక్ష పార్టీలు పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేయడంతో పాటు 1973- 1974 సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి ,అక్రమాలకు వ్యతిరేకంగా బీహార్, గుజరాత్ లో మోరార్జీ దేశాయ్, జయప్రకాశ్ నారాయణ పిలుపు చేసిన ఉద్యమాల కారణంగా అవినీతికి వ్యతిరేకంగా విద్యార్థులు , మహిళలు, రైతులు ఉద్యమాలను చేశారు. అలహాబాదు హైకోర్టు ఇందిరా ఎంపిక చెల్లదని ప్రకటించడం తో 25 జూన్1975న ఎమర్జెన్సీ ప్రకటించారామె. ఎటువంటి ఆరోపణలు లేకుండా ప్రజలను నిర్బంధించడం, మరియు పెద్ద ఎత్తున చట్టవిరుద్ధమైన చట్టాలను రూపొందించడం, ప్రతిపక్ష నాయకులను జైలులో



పెట్టడం, పౌర హక్కులను పూర్తిగా నిలిపివేయడం, ప్రాథమిక హక్కులను తగ్గించడం, సెన్సార్షిపితో సహా పత్రికా స్వేచ్ఛపై క్రూరమైన ఆంక్షలు ఇందిరా గాంధీ నేతృత్వంలోని నిరంకుశ, నియంతృత్వ వర్గం చేతిలో అధికారాన్ని కేంద్రీకరించడం అత్యంత ఆందోళనకరమైన అంశమని అన్నారు. కాంగ్రెస్ కుటిల బుద్ధి తెలిసినా ప్రజలు వారి మాటలకు నమ్మకుండా మరోసారి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వానికి అధికారాన్ని కట్టబెట్టారు. నరేంద్ర మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఏలాంటి అవినీతి గాని ,అక్రమాలు గాని ప్రజావ్యతిరేక విధానాలకు కానీ వ్యతిరేకంగా వ్యవహరించలేదు. భారతదేశానికి అమూల్యమైన గ్రంథం అయ్యిన రాజ్యాంగాన్ని ఇచ్చినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని రెండుసార్లు కమ్యూనిస్టు పార్టీలతో కలిసి ఓడించిన ఘనత కాంగ్రెస్ పార్టీది. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో అనేకసార్లు వారికి అను, వారికి ఇష్టానుసారంగా రాజ్యాంగ సవరణలు చేసి రాజ్యాంగాన్ని మార్చుకున్నారు . కాని బిజెపి ప్రభుత్వ హాయంలో ఏ ఒక్కరోజు కూడా స్వలాభం కోసం రాజ్యాంగ సవరణ చేయలేదు.

ఈ కార్యక్రమంలో రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షీలారపు పర్వతాలు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రూప్ రెడ్డి ఆది రెడ్డి, ఎమర్జెన్సీ వ్యతిరేకంగా పోరాటం చేసిన సత్య ప్రకాష్ , టీ బుచ్చయ్య గౌడ్ సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, పట్టణ మండల అధ్యక్షులు కావేటి రాజగోపాల్ మేకల శ్రీనివాస్, కోదాటి రమణారావు, కరెంగుల శ్రీనివాస్ ,చిల్వరు సంపత్ కూకట్ల నాగరాజు, కౌన్సిలర్ రాజం మహంతా కృష్ణ ఎర్రోళ్ల శ్రీకాంత్, పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్ కుక్క వంశీ , గుడ్ల సతీష్ పిట్ట వినయ్, సొడబబు బాలసామి, శ్రీను మెరుగు నరేష్, సతీష్ రాజమల్లు ఉమేష్ సంతోష్ సతీష్ దిలీప్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి....

**సూర్య-పెద్దపల్లి టౌన్**



మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు సీపెల్లి రవీందర్ కల్లేపల్లి అశోక్ లు మాట్లాడుతూ మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అన్నారు. అలాగే కనీస వేతనం 26,000 అమలు చేయాలని పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్టుగా మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికులకు తెలంగాణలో కూడా వేతనాలు అమలు చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పాత కేటగిరీలు అన్నింటిని యధావిధిగా కొనసాగించాలని అన్నారు. మున్సిపల్ కార్మికులకు నూతన పిఆర్సిలో కనీస వేతనం రూ.26,000/- లుగా నిర్ణయించాలని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలని, ఆలోపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్మికులకు చెల్లిస్తున్నట్లుగా రూ.21,000/-లు వేతనాన్ని మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, మహంకాళి సురేష్, బొంకూరి సాగర్, నాయకులు లక్ష్మణ్, గట్టయ్య, రాధాకృష్ణ , గుడిసెల లక్ష్మి, ,గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎండి కాజా, గ్రామపంచాయతీ నాయకులు జంగాపల్లి నరేష్, ఎండి ముస్తఫా, ఇరుగురాల లచ్చయ్య, సంపత్ ,నగేష్ ,వెంకటేష్, అశోక్ ,కుమారస్వామి, ఆకుల నరేష్, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బేగంపేటలో 28న వారసంత వేలం పాట

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట గ్రామంలో ఈనెల 28వ తేదీన (శుక్రవారం) తై బజార్ (వారసంత) వేలం నిర్వహించుట బహిరంగ వేలం పాట వేయబడునని స్పెషల్ ఆఫీసర్,రామగిరి తహసీల్దార్ బొర్కార్ రాంచందర్ రావు,ఎంపీఓ మూల సమ్మిరెడ్డి, పంచాయతీ సెక్రటరీ అల్లి రామ్మోహన్ తెలిపారు. ఇట్టి బహిరంగ వేలం పాట గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించబడును. బేగంపేట గ్రామస్తులు మాత్రమే ఈ వేళలో పాల్గొనవలసి ఉంటుంది. గంట మందు రూ.10వేలు గ్రామ పంచాయతీ కార్యదర్శి పేరున డీ.డీ లేదా నగదు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఉదయం 10-30 గంటలకు వేలం పాట జరుగును. పాట దక్కించుకున్న వ్యక్తి పాడిన రూపాయల నుంచి 50 శాతం డబ్బులు మూడు రోజుల్లో చెల్లించవలెను. మిగతా సగం డబ్బులు, కిస్తుల రూపంలో చెల్లించవలెను.అలాగే సంబంధిత కాంట్రాక్టరు తై బజార్ వేలం నియమ నిబంధనలు పాటించాలి. లేనిచో కాంట్రాక్టు రద్దు చేయబడును.

# పారిశుధ్య కార్మికులకు సక్రమంగా జీతాలు చెల్లించాలి..!

## -రాష్ట్ర ప్రభుత్వానికి బీ. ఆర్. ఎస్ నాయకుల డిమాండ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామ పంచాయతీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారు పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తున్నారని వారికి జీతాలు చెల్లింపులు సక్రమంగా లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీ. ఆర్. ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటోవ తేదిన జీతాలు చెల్లిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లింపులు చేయకపోవడంతో వారి కుటుంబాల పోషణ భారంగా మారిందన్నారు. మాట మాటకు ప్రెస్ మీట్లు పెట్టడం, ఎదో ఘనకార్యం చేశారని పాలాభిషేకాలు చేసే కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈ ఏడు నెలల కాలంలో ఏనాడైనా ప్రజా సమస్యల పరిష్కారం గురించి మంత్రులకు వినతి పత్రాలు ఏమైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో బీ. ఆర్. ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, సిద్ధిపల్లె మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్, ఏ. ఎం. సి మాజీ డైరెక్టర్ గుర్రం లక్ష్మీమల్లు, నాయకులు తోట రాజ్ కుమార్, ఎలాబోయిన రామ్మూర్తి, చొప్పరి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# పి.ఎఫ్, పెన్షన్ అదాలత్ లో సమస్యల పరిష్కారం

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 %ఽ% అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు బుధవారం జీఎం కార్యాలయం నందు ఆర్జీ-3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకరరావు అధ్యక్షతన నిర్వహించిన 'పి.ఎఫ్.-పెన్షన్ అదాలత్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన గోదావరిఖని రీజినల్ కమిషనర్ హరి పచూరి కి అదాలత్ కు హాజరైన విశ్రాంత ఉద్యోగులు వారు ఎదుర్కొంటున్న టువంటి పి.ఎఫ్, పెన్షన్ సంబంధిత సమస్యలను రీజినల్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా వాటిని వీలైనంత తొందరగా పరిష్కారం చేస్తామని అన్నారు. అద్దె వాహన యజమానులు, డ్రైవర్లు వారికి సంబంధించిన నెలవారి పి.ఎఫ్, పెన్షన్ విషయాలపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అదేవిధంగా వివిధ గనులు, విభాగాల సిబ్బంది ఈ మధ్యే ప్రవేశపెట్టిన సి.ఎం.పి.ఎఫ్. డిజిటలైజేషన్ లో భాగంగా వివిధ క్లెయిముల పరిష్కారం కొరకు యూనిట్ స్థాయిలో చేసే డాక్యుమెంట్స్ అప్ లోడింగ్ లో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకురాగా అవన్నీ ఫేజ్-2 లో పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఎ.జీ.ఎం. పి.శ్రీనివాసులు, పర్సనల్ మేనేజర్లు ముప్పిడి రవీందర్ రెడ్డి, కె.మారుతి, డి.వై.పి.ఎం గుర్రం శ్రీహరి, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్ర రెడ్డి, ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, సంక్షేమ అధికారి సాయి కృష్ణ, సీఎంపిఎఫ్ సిబ్బంది కామేష్, భారతి, అనిత, వెంకట్ రెడ్డి తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఆర్జీ-3 ఏరియా ఇంజనీర్ కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని సి హెచ్ పి నందు వైవి శేఖర్ బాబు డిజిఎం ని జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు సాదరంగా ఆహ్వానించి శాలువా మరియు పుష్పగుచ్ఛం తో సత్కరించారు. ఈ సందర్భంగా జిఎం నరేంద్ర సుధాకర రావు మాట్లాడుతూ డిజిఎం ఏరియా ఇంజనీర్ గా పదోన్నతి పొంది బదిలీ పై ఆర్జీ-3 ఏరియా కి వచ్చిన వై వి శేఖర్ బాబు కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ, డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు, ఎస్ఈ లు శివ శంకరన్, అరవింద్, సురేష్ కుమార్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# వ్యవసాయ అధికారి అకస్మికతనికి

**సూర్య ఎండపల్లి**



మండలం లో బుధవారం జిల్లా వ్యవసాయ అధికారినీ బి.వాని ఆకస్మిక క్షేత్ర స్థాయి పర్యటన చేశారు. అనంతరం మహిళా రైతులకు అవగాహన కల్పిస్తూ, గోడిశెలపెట్ గ్రామంలో మహిళా రైతులకు క్షేత్ర స్థాయిలో పంటల లో విత్తన శుద్ధి చేసుకోవడం వల్ల విత్తనం ద్వారా వచ్చే తెగుళ్ళు, నేల ద్వారా వచ్చే తెగుళ్లు రాకుండా ఉంటాయని అవగాహన కల్పించారు .మండలంలోని ఫర్టిలైజర్ షాప్ లలో జిల్లా వ్యవసాయ అధికారిని ఆకస్మిక తనిఖీలు చేపట్టారు .షాప్ లలోని నిల్వ రిజిస్టర్ లు ,బిల్లులు , ఈ పాస్ మిషన్ లు ,రైతువారి కొనుగోళ్ల రిజిస్టర్ లు పరిశీలించి బిల్లులు లేకుండా ఎలాంటివి అమ్మవద్దని ,రిజిస్టర్ల లో తేడాలు ఉంటె చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .అనంతరం పంటల పరిశీలన,గ్రామంలోని పత్తి ,పసుపు ,జనుము ,జీలుగ పంటలను పరిశీలించి రైతులకు పంటల మీద అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి అయ్యోరి వినోద్ మరియు గోడిశెలపెట్ గ్రామ మహిళా రైతులు ,రైతులు పాల్గొన్నారు .

# యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

## - ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య కొడిమ్యాల**



సరదాగ మొదలయ్యే డ్రగ్స్ అలవాటు వ్యసనంగా మారి జీవితాలను అంతం చేస్తుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. బుదవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని నాచుపల్లి జేఎన్ టియు లో ఎర్పాటు చేసిన జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సంధర్భంగా ప్రిన్సిపల్ ప్రభాకర్ ఎర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత డ్రగ్స్ వల్ల విచక్షణ కోల్పోయి నేరాలకు పల్పడుతున్న సందర్భాలు ఉన్నాయన్నారు. డ్రగ్స్ వల్ల జరిగె నష్టాన్ని వీడియోల రూపంలో ప్రజెంటేషన్ చేశారు. యోగ ప్రాణాయామ ద్వారా చెడు లవాట్లకు దూరంగా ఉండవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీఐ నీలం రవి,ఎస్సై సందీప్ పోలీస్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గోన్నారు.

# ఎబివిపి విద్యాసంస్థల బంద్ విజయవంతం

**సూర్య - సుల్తానాబాద్**



ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఏబీవీపీ జిల్లా యస్ఎఫ్డీ కన్వీనర్ రిషి అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థుల ఆర్థిక పరిస్థితిని ఆసరాగా చేసుకొని ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆందోళన వ్య క్తం చేశారు. వెంటనే విద్యాశాఖ మంత్రి నియామకం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ఎబివిపి పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లాలోని పాఠశాల యాజమాన్యాలు బంద్ కు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు వినయ్, నాగ చంద్ర పాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణకై ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

## - ఎస్సై. ఎల్. రాజు గౌడ్.

**సూర్య. ఇల్లంతకుంట**



డ్రగ్స్ కు బానిస కాకుండా, నివారణకై ప్రతి ఒక్కరూ బాగాస్వాములు అయితేనే నేటి యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వుంటాయని ఎస్సై. ఎల్ రాజు గౌడ్ అన్నారు. బుధవారం యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా విద్యార్థులతో ర్యాలీని బస్టాండ్ వరకు నిర్వహించి ప్రజలకు అవగహన కల్పించారు.అనంతరం ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డ్రగ్స్ వాడటం చట్ట రీత్యా నేరమన్నారు.డ్రగ్స్ తీసుకున్నట్లు కనబడితే 100 డయల్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. వారి పేర్లు గొప్యంగా ఉంచుతామన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై, హెడ్ కానిటేబుల్స్, పోలీస్ కానిస్టేబుల్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇసుక లారీల పాపం బిఆర్ఎస్ ప్రభుత్వానిదే చెక్ డ్యాముల పేరుతో దోపిడి

## - మచ్చ లేని కుటుంబం దుద్దిల్ల కుటుంబం- హత్యలు దోపిడీలు చేసిన కుటుంబం నీది పుట్ట మధు

## - జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పరి సదానందం, దొడ్డ బాలాజీ

**సూర్య, ముత్తారం**

ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య తో కలిసి మాట్లాడుతూ కమాన్పూర్ జెడ్పిటిసి పుట్ట మధు నిన్న తెలంగాణ భవన్ లో పాత్రికేయుల సమావేశం పెట్టి ఇసుక రీచ్ ల గురించి శ్రీధర్ బాబు, శీను బాబుల గురించి మాట్లాడావు. ఇసుక రీచులు మీ ప్రభుత్వంలో పెట్టిన రీచులు కాదా మతిభ్రమించి మాట్లాడుతున్నావా, మట్టి దందా గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు. మట్టి మా ప్రభుత్వంలో రైతుల పొలాలలో పోసుకుంటున్నారు. మీ ప్రభుత్వంలో మైదంబండ, కలవచర్ల చెరువుల నుంచి మట్టి తీసి ఇటుక బట్టీల వాళ్లకు అమ్ముకొని కోట్ల రూపాయలు సొమ్ము చేసుకున్న ఘనత నీది కాదా ఇప్పటికైనా శ్రీధర్ బాబు, శ్రీను బాబు గురించి అవాకులు చేవాకులు మాట్లాడితే ఊరుకునేది లేదు ఖబర్దార్ పుట్ట మధు అని అన్నారు. మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలలో నీకు ముడుపులు ఎంత ముట్టాయో తెలంగాణ ప్రజానీకానికి తెలవదా ముత్తారం మండలానికి సంబంధించి ముత్తారం, అడవి శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి ఇసుక క్వారీలు బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారివి కాదా అని ప్రశ్నించారు. నిన్న కాక మొన్న కస్తూరిబా గాంధీ పాఠశాల ముందు అధికారులు వచ్చి సీజ్ చేసిన



ఇసుక మీ బీఆర్ఎస్ నాయకులది కాదా అని చెప్పి ఎద్దేవా చేశారు. చెక్ డ్యాముల పేరుతో మానేరు పరివాహక ప్రాంత రైతులను మోసం చేసి కోట్లాది రూపాయల ఇసుక అమ్ముకున్న ఘనత మీ నాయకులది, కార్యకర్తలది కాదా అన్నారు. ఇలాంటి మాటలు మాట్లాడే ముందు పది సంవత్సరాలు నీవు, నీ ప్రభుత్వం చేసిన తప్పులను గుర్తుచేసుకొని మాట్లాడు పుట్ట మధు అని అన్నారు. మచ్చలేని కుటుంబం దుద్దిల్ల కుటుంబం అభివృద్ధి అంటే ఏంటో మంథని ప్రాంతానికి తెలియజేసిన కుటుంబం దుద్దిల్ల కుటుంబం కాదా అభివృద్ధికి నిదర్శనం మంథని జేఎన్టీయూ, శుక్రవారం పల్లె రిజర్వాయర్, కస్తూరిబా గాంధీ పాఠశాల, మోడల్ పాఠశాల, రైతుల కోసం సబ్స్టేషన్లు నిర్మించిన ఘనత శ్రీధర్ బాబుది అని అన్నారు. అదేవిధంగా ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడ్డ ఆరు నెలల్లోనే కోకా కోలా కంపెనీ తోని మాట్లాడి రాబోయే రోజుల్లో యువతకు ఉపాధి కల్పించే దిశగా పోరాటం చేస్తున్న మా శ్రీధర్ బాబు, శ్రీను బాబును విమర్శించే నైతిక హక్కు నీకు ఉందా పుట్ట మధు ఇప్పటికైనా కళ్ళు తెరిచి మాట్లాడు నీవు చేసిన తప్పులను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాట్లాడుతూ మతిభ్రమించి మాట్లాడుతున్నావా మతి ఉండి మాట్లాడుతున్నావా పుట్ట మధు మంథని ప్రజలకు అర్థం కావడం లేదు మంథని ప్రజలు చెప్పకనే చెప్పారు ఓటు తోనే 2018, 2023లో నిన్ను ఓడగొట్టారు అదే నీవు చేసిన అవినీతికి నిదర్శనం అని అన్నారు. తెలంగాణ గాడుపులో గెలిచి ఇప్పుడు ఎందుకు గెలుస్తలేవో కనువిప్పు చేసుకోవాలి అని పుట్టమధును విమర్శించారు. గత ఐదు సంవత్సరాల నుండి మీ బీఆర్ఎస్ ప్రభుత్వం సృష్టించిన విధ్వంసం కనబడుట లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆరు నెలలే అవుతున్న నీవు, నీ చోటా మోటా నాయకులు సృష్టించిన విధ్వంసాన్ని పారదోలి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇసుక రీచ్ లను బందు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాపాలన అందిస్తున్నది నిజం కాదా అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య మాట్లాడుతూ గట్టు వామన్ రావు నాగమణి, అదేవిధంగా మంథని మధుకర్లను హత్య చేయించింది నీవు కాదా పుట్ట మధు అని విమర్శించారు. హత్యలు చేసి దోపిడీ చేసి దోచుకొని కోట్ల రూపాయలు దాచుకున్న చరిత్ర నీది కాదా పుట్ట మధు అని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా శ్రీధర్ బాబు, శ్రీను బాబు, శ్రీపాదరావులపై బురదజల్లే మాటలు మాట్లాడితే తస్మాత్ జాగ్రత్త మీ భరతం పడతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాదం శ్రీనివాస్, వాజిద్ పాష, అనుమ సమ్మయ్య, దాసరి చంద్రమౌళి, చొప్పరి సంపతి, కొంకటి మల్లయ్య, అనుము రామస్వామి, విద్యాసాగర్, సత్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంపై కాంగ్రెస్ చిన్నచూపు..

### -స్వచ్ఛందంగా బందు పాటించిన విద్యాసంస్థలు..

### -ఏబివిపి పాఠశాలల బంద్ విజయవంతం..

**సూర్య-పెద్దపల్లి టౌన్**



రాష్ట్రంలో పరిపాలనపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పట్టు కోల్పోయారని, కనీసం విద్యామంత్రిని నియమించుకునే అర్హత కూడా ఆయనకు లేకుండా పోయిందని ఏబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ అన్నారు. విద్యారంగం పట్ల ప్రభుత్వం కనబరుస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసంగా బుధవారం రాష్ట్ర శాఖ ఇచ్చిన విద్యాసంస్థల బంద్ పెద్దపల్లి జిల్లాలో విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ, మద్యానికి మంత్రిని నియమించిన ముఖ్యమంత్రికి విద్యకు మంత్రిని నియమించాలనే సోయి లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇదే విషయమై ప్రభుత్వానికి అనేకమార్లు విన్నవించినప్పటికి దున్నపోతుమీద వర్షం పడ్డ చందంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహించారు. గత ప్రభుత్వ విధానాలనే కాంగ్రెస్ సర్కారు కొనసాగిస్తున్నదని, దానివలన ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని తెలిపారు. దీనిని ఆసరా చేసుకొని ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థలు దోపిడికి తెరలేపాయని వివరించారు. ఫీజుల నియంత్రచట్టం లేకపోవడం వల్ల ఎవరికి తోచిన విధంగా వారు ఫీజుల వసూళ్ళకు పాల్పడుతున్నారన్నారు. పుస్తకాలు, యూనిఫామ్స్ విక్రయించే, నిబంధనలు పాటించని పాఠశాలల గుర్తింపు రద్దు, డిఈఓ, ఎంఈఓల నియామకం వెంటనే చేపట్టాలని, మధ్యాహ్న భోజనంలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపి, నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తున్న కాంట్రాక్టరులపై చర్యలు తీసుకోవాలని, మెగా డీఎస్సీ చేపట్టి 24వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, అటెండర్, స్వావెంజర్లను నియమించాలని, విద్యా హక్కుచట్టం కింద ప్రైవేటు పాఠశాలల్లో 25శాతం సీట్లు పేద విద్యార్థులకు ఉచితంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల పరిష్కారం అయ్యేంత వరకు కాంగ్రెస్ సర్కారును వెంటాడుతామని రాజశేఖర్ హెచ్చరించారు. బందుకు సహకరించిన పాఠశాలల యాజమాన్యాలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీపతి సాయితేజ, నాగచంద్ర, కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, ఎస్ఎఫ్ఎస్ జిల్లా కన్వీనర్ ఓమేష్, ఎస్ఎఫ్డి కన్వీనర్ విష్ణుభక్తుల రిషి, నగర కార్యదర్శులు యతిరాజు అజయ్, జంగంపల్లి అరవింద్, నాయకులు సందీప్, అరవింద్, రాకేష్, వంశీ, అఖిల్, విష్ణు, దినేష్, పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై దాడి...ఏడుగురు అరెస్ట్

### -పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని బేగంపేట గ్రామం శివారులో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. కమిషనర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, ఎస్ఐలు రాజేష్, కటికే రవి ప్రసాద్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మహేందర్, కానిస్టేబుల్ చంద్ర శేఖర్, సంఘం రాజేందర్, సునీల్ లతో కలిసి పేకాట శిబిరం పై దాడులు నిర్వహించారు. ఏడుగురు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది. పట్టుబడిన వారి వద్ద నుంచి రూ.12,000/- నగదు, 07 మొబైల్స్, 5 బైక్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. కుంట కిష్టయ్య, ఉదరి కనకయ్య, బందరపు రాజు, అలవేణి తిరుమల్, ఉదరి కొమురయ్య, రాచకొండ సాగర్, దుండే రాజేశం లను మరియు స్వాధీనం చేసుకున్న నగదు, సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాలు మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం రామగిరి పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.

## రూ.2.10 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించిన మంత్రి

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం రామగిరి మండలం సుందిళ్ల గ్రామానికి చెందిన పిట్టల పోశమల్లు కి రూ.2.10 లక్షల ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. సుందిళ్ల గ్రామానికి చెందిన పిట్టల పోషమల్లు కి బ్రెయిన్ సర్జరీ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సి ఏంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2 లక్షల 10వేల ఎల్ఓసీ మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఎల్ఓసీ మంజూరు చేయించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబు కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## పలువురిని ప్రోత్సహించి అవార్డులు ఇవ్వడం హర్షనీయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



వసుంధర విజ్ఞాన వికాస మండలి వారు పలువురిని గుర్తించి అవార్డులు ఇవ్వడం హర్షనీయమని అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. వసుంధర విజ్ఞాన వికాస మండలి 31 వార్షికోత్సవ వేడుకలు హైదరాబాదు లోని రవీంద్రభారతిలో ఘనంగా బుధవారం జరుపుకోవడం జరిగింది .ఈ వార్షికోత్సవ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందించిన వారికి స్ఫూర్తి పుష్కరాలు అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా 8వ కాలనీ చెందినటువంటి దేవునిపల్లి చక్రపాణి (ఈవెంట్స్ )సీనియర్ పాత్రికేయులు జబ్బర్ ఖాన్ నరగోని సతీష్ (హెల్పింగ్ హాండ్స్) లల్లు అలాగే గోదావరిఖనికి చెందిన వర్షినికి తదితరులకు స్ఫూర్తి అవార్డులను వసుంధర విజ్ఞాన వికాస మండలి అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి, వైద్యుల చదువు వెంకట్ రెడ్డి కట్కూరి శంకర్ గుడికందుల భూమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథి ఏనుగు నరసింహారెడ్డి అదనపు కలెక్టర్ వేద కుమార్, కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి, లహరి, జక్కుల దామోదర్, కమాన్ పూర్ గ్రామానికి చెందిన యూసఫ్ లల్లు అవార్డ్స్ తీసుకోవడం జరిగింది .కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు మధుకర్ వైద్యుల అధ్యక్షుడు చదువు వెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శి కట్కూర్ శంకర్ భూమయ్య సుమలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం రామగుండం కార్పొరేషన్ లోని ఎనిమిదవ కాలనీలో ప్రారంభమైన వసుంధర విజ్ఞాన వికాస మండలి నేడు అంచెలంచెలుగా ఎదుగుతూ ఎందరికో సేవలు చేసిన దాఖలాలు ఉన్నాయని అన్నారు. ప్రతి ఒక్కరిని వారి సేవలను గుర్తించి వారికి అవార్డులు ఎంపిక చేసి అందజేయడం హర్షణీయమని అన్నారు. ప్రతి ఏటా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టి గుర్తించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కవులు రచయితలు తో పాటు నిర్వాహకులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత

**సూర్య, సెంటినరీ కాలనీ**



మాద ద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఇది మనందరి భాధ్యతగా గుర్తించాలని కమాన్ పూర్ ఎస్. ఐ చంద్రశేఖర్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కమాన్ పూర్ మండల కేంద్రంలో బుధవారం కమాన్ పూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమాన్ పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు. కమాన్ పూర్ ఉన్నత పాఠశాల నుండి స్థానిక బస్టాండ్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం చుట్టూ విద్యార్థులు మానవహారం గా ఏర్పడి మాదక ద్రవ్యాల నిర్మూలన కై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ ఎస్. ఐ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆర్జీ-3,ఏపీఏ డివిజన్ లో సివిల్ పనులు పరిశీలించిన ఏజీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3,ఏపీఏ డివిజన్ లో సివిల్ పనులను బుధవారం రామగుండం ఏరియా సివిల్ ఏజీఎం పల్లెర్ల. నాగేశ్వర్ రావు పరిశీలించారు. ఈ డివిజన్ లో జరుగుతున్న సివిల్ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 డీజీఎం పి.వి.ఎన్.పద్మారాజ్, డీవైఏస్ఈ లు పెద్దడ.రాజేంద్రప్రసాద్, రామకృష్ణా, ఈఈ సాయినాథ్ షిండే, ఏఈ బెల్లాల శ్రీనివాస్, విపీఆర్ కాంట్రాక్టర్ వి.ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన కాసెట్టి తిరుపతి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు. ఈయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి ప్రాంతంలోని రేణిగుంట ఎయిర్ పోర్టులో సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి కల్పించారు. పదోన్నతి పొందిన తిరుపతి ని తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అభినందనలు తెలిపారు.

# గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను నివారించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

## -ఇందుకోసం ప్రజలు పోలీసులకు సహకరించండి -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని:**



గంజాయి ఇతర మాదక ద్రవ్యాలను నివారించడమే లక్ష్యంగా రామగుండం కమిషనరేట్ పోలీసులు పనిచేయడం జరుగుతు οదని ఇక్కడి పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. యువత ముఖ్యంగా విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడకుండా అవగాహన పెంపొందించే దిశగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ టీ జంక్షన్ నుండి ప్రధాన చౌరస్తా వరకు గోదావరిఖని వన్ టౌన్ %జూ% పోలీసులు నిర్వహించిన ర్యాలీలో సీపీ పాల్గొన్నారు. ముందుగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఆయన ప్రజలు, విద్యార్థులతో కలిసి పట్టణ ప్రధాన రహదారి వెంబడి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత తమ శక్తియుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా చేసుకోకూడదని, ఒక్కసారి డ్రగ్స్ వాడినా అది వ్యసన ంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సినిమాల్లో మాదకద్రవ్యాల వినియోగం యువత పై అధిక ప్రభావం చూపుతోందని, గంజాయి, ఇతర డ్రగ్స్ వినియోగం ఒక సోషల్ స్టేటస్, ఫ్యాషన్ గా భావిస్తూ యువత, విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, అందమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు. స్నేహితులు, తెలిసినవారు ఎవరైనా డ్రగ్స్ బారిన పడితే వెంటనే వాటిని మాన్పించేందుకు ప్రయత్నించాలని, అయినప్పటికీ వారు మారకపోతే మనమే వారికి దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, హత్య చేయాలనే ఆలోచనతో పాటు ఆత్మహత్యలకు సైతం పాల్పడాలనే దుష్ట ఆలోచనలను మాదకద్రవ్యాలు కలిగిస్తాయని, అందుకే వాటికి దూరంగా ఉండాలని మరోమారు సీపీ విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, ముఖ్యంగా తల్లిదంద్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు వింటూ ఉన్నత స్థానంలో విద్యార్థులు స్థిరపడాలని ఆకాంక్షించారు. స్కూల్స్, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నా ఆ సమాచారాన్ని వెంటనే స్థానిక పోలీసులకు అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, సరఫరా, విక్రయించే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు అట్టి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. విద్యార్థుల పేర్లు ఒక్కసారి పోలీసు రికార్డుల్లోకి ఎక్కితే భవిష్యత్తులో వారికి ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉండదని, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ప్రజలు, యువత, విద్యార్థులతో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగం పై జరుగుతున్న పోరాటం లో క్రియాశీల భాగస్వామిని అవుతానని, డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్పరిణామాల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ భారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీస్ కు తెలియజేస్తానంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఏ.ఇంద్రసేనరెడ్డి, రామగుండం సీఐ అజయ్ బాబు, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ లింగమూర్తి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, వన్ టౌన్ ఎస్సైలు శ్రీనివాస్, వెంకటేష్, సుగుణాకర్, రామగుండం ఎస్ఐ సతీష్, అంతర్గం ఎస్ఐ వెంకట్ లు, డాక్టర్ లక్ష్మి వాణి, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ఎండి.ముస్తఫా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బేగంపేటలో గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట గ్రామంలో రామగుండం పోలీస్ కమిషనర్ వి.శ్రీనివాసులు ఆదేశాల మేరకు రామగిరి ఎస్సై కాట్రపు సందీప్ కుమార్ గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 12000 లీటర్ల బెల్లం పానకం, సామాగ్రిని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సందీప్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా గుడుంబా తయారు చేసిన విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, నాటు సారా కాసే వారిపై పీడియాక్ట్ అమలు చేస్తామన్నారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ రాంబాబు, కానిస్టేబుళ్లు చిప్ప సదానందం, రవి లు పాల్గొన్నారు.



## జిఎం కార్యాలయం చెక్ పోస్ట్ నేడు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటెనరీ కాలనీ లోని ఆర్జీ-3, అడ్రియాల జిఎం కార్యాలయం ముందు భాగంలో చెక్ పోస్ట్ గది నిర్మాణం పూర్తి అయింది. సుమారు రూ.2.50 లక్షల తో ఈ గది ని నిర్మించారు. గతంలో ఈ కార్యాలయం వద్ద ధర్నాలు, రాస్తారోకోలు జరిగినప్పుడు పలువురు కార్యాలయంలోకి చొచ్చుకొని రావడం, సెక్యూరిటీ సిబ్బంది తో గొడవకు దిగడం జరిగింది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఈ చెక్ పోస్ట్ ను నిర్మించారు. గురువారం ఈ చెక్ పోస్టును ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు ప్రారంభించారు.

## ఆర్ అండ్ బీ అసిస్టెంట్ ఇంజనీర్ సస్పెండ్..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రామగుండం రోడ్లు భవనాల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ యం.డి జావిద్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టే అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని పలు మార్లు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ రామగుండం మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అభివృద్ధి పనులు పూర్తి కాకపోవడాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం పర్యటనలో గమనించారు. ప్రభుత్వం నుంచి పనులు పూర్తి చేసేందుకు మార్గదర్శకాలు వచ్చినప్పటికీ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రామగుండం రోడ్లు భవనాల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ యం.డి జావిద్ ను సస్పెండ్ చేస్తున్నట్లు, సంబంధిత ఇంజనీర్ పై విచారణ పూర్తయ్యే వరకు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలులేదని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియా వేతనాలు అమలు చేయాలి.

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియా వేతనాలు అమలు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్ టి యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న అన్నారు. సెంటినరీ కాలనీ లోని యూనియన్ కార్యాలయంలో జనరల్ బాడీ నిర్వహించడం జరిగింది .రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ సింగరేణి పరిశ్రమలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియా ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం కనీసం రామగుండంలో ని ఎన్.టి.పి.సి. లో చెల్లించినట్టు అలవెన్స్ లా రూపంలో కార్మికులకు వేతనాలు పెంచే అవకాశం ఉందని అన్నారు. అయినప్పటికీ సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులను కట్టు బానిసల్ల ఉపయోగించుకుంటుంది శ్రమ దోపిడీకి పాల్పడుతుంది కాంట్రాక్టు కార్మికుల శ్రమ వల్ల సింగరేణి సంస్థ వేలకోట్ల లాభాలలో నడుస్తుంది కానీ ఈ కార్మికులకు కనీసం లాభాల వాటాను అమలు చేయడంలో సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం మొండి వైఖరితో ఉంది. సింగరేణి లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు అందరికీ లాభాల్లో 10% వాటాను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వి.అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రమేష్, జిల్లా నాయకుడు పులిపాక రమేష్, ఎస్.రజిత, పి.లక్ష్మి, రాజమ్మ, ఈ.లక్ష్మి, రేణుక, తిరుమల, శ్యామల, భ్యాగ్య, భూ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఇక నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే జైలుకే

**సూర్య ముస్తాబాద్**



మంగళవారము ముస్తాబాద్ మండలము నామా పుర్ గ్రామములో జరిగిన సంఘటనను ఉద్దేశించి ఎస్పీ అఖిల్ మహాజన్ తన ఆదేశాలను జారీ చేశారు.ఈ మేరకు సిఐ సదన్ కుమార్ ముస్తాబాద్ పోలీస్ స్టేషన్లో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తే రిమాండ్ కు తరలిస్తామని,మూడు సార్లు పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేస్తామని,మైనర్ డ్రైవర్ లను కూడా రిమాండ్ కు తరలిస్తామని అన్నారు. అక్రమ ఇసుక రవాణా చేసే యువకులు డ్రైవర్ గా చేస్తే లబ్ధి పొందేది ఓనర్, యువకుల మీద కేసులు నమోదు అయితే భవిష్యత్తులో విదేశాలు వెళ్ళడానికి,ఉద్యోగాలు పొందడానికి ఆటంకం ఏర్పడుతుందని,మూడు సార్లు పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేస్తామని అన్నారు.తరచూ ఇక నుంచి అక్రమంగా తరలించే ఇసుక పై ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

## బి ఆర్ఎస్ పార్టీ ని వీడిన ఎమ్మెల్యే లు రాజీనామా లు చేయాలి.

**- కో ఆప్షన్ సభ్యులు ఎండి. సలీం.**

**సూర్య. ఇల్లంతకుంట**

బి ఆర్ ఎస్ పార్టీ బి ఫాం పై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యే లు అందరూ తక్షణమే పదవులకు రాజీనామా లు చేసి దమ్ముంటే పోటీ చేసి గెలవాలని మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలీం బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు.బిఆర్ ఎస్ పార్టీ గులాబీ జెండా ను, తెలంగాణ కారణజన్ముడు కేసీఆర్ ను చూసి ప్రజలు ఓటేసి గెలియించిన విషయాన్ని గుర్తు తెచ్చుకోవాలని,పార్టీ గురించి కష్టపడి గెలిపించినటువంటి కార్యకర్తల ఉసురు ఊరికే పోదని శాపనార్థలు చేశారు. వెంటనే స్పీకర్ కి రాజీనామా పత్రాలు ఇచ్చి పార్టీ మారిన తీరును ప్రజలకు వివారించాలన్నారు.

## ఎంఆర్సీ ఎదుట ఉపాధ్యాయుల నిరసన

**- ఎంఆర్సీ సిబ్బంది కి వినతిపత్రం అందజేత**

**సూర్య. ఇల్లంతకుంట.**

ఎల్ ఎఫ్ ఎల్.హెచ్ ఎం పదోన్నతులలో బిఇడి, చేసిన ఎస్జిటిఉపాధ్యాయులకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూబుధవారం మధ్యాన్నం భోజన విరామ సమయంలోఎం ఆర్సీ ఎదుట నిరసన వ్యక్తం చేసి ఎంఆర్సీ సిబ్బంది కి వినతిపత్రం అందజేశారు.అనంతరం ఈ సందర్భంగా సీనియర్ ఎస్ జి టి ఉపాధ్యాయులు రాంలింగారెడ్డి మాట్లాడుతూ మిగిలిన లెఫ్ట్ ఓవర్ ఎల్ ఎఫ్ ఎల్,హెచ్ ఎం ఖాళీలో బి ఇ డి వారికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగేమండల కేంద్రం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు కూడా వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయకృష్ణ , మధు, వెంకటేశం, సత్యనారాయణ, రాజయ్య, రవి ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిరోధంపై.. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ

**సూర్య, బోయినపల్లి.**



బోయినపల్లి మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిరోధంపై ఎస్సై పృథ్వీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాల మైదానం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ... యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యవంతమైన జీవితం పెంపొందించుకోవాలని అన్నారు. యువత గంజాయి, కొకైన్, ఆల్కహాల్ బారిన పడకూడదని మండలంలో ఎక్కడైనా గంజాయి అమ్ముతున్నట్లు తెలిస్తే 100 కి గాని పోలీస్ లకు గాని సమాచారం అందించాలని పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు.నిరోధక రాష్ట్రంగా తయారు కావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ మొతిరాం, హెడ్ కానిస్టేబుల్ రామస్వామి ,సిబ్బంది రమేష్,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్,ఆనంద్ విద్యానికేతన్ కరస్పాండెంట్ బిళ్ళ ఆనందం ఉపాధ్యాయులు ఉన్నారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు

**- వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు : గుడిసె సదానందం**

**సూర్య, వేములవాడ టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం బార్ అసోసియేషన్ న్యాయవాదులకు, న్యాయవాద కుటుంబాలకు, కోర్టు సిబ్బందికి ఉచితంగా నిర్వహించిన ఉచిత మెగావైద్య శిబిరంలో గుండె స్కానింగ్ (2డీ ఈకో), బీపీ, షుగర్,ఈసీజీ టెస్టులను ఉచితంగా నిర్వహించారు. మొదటగా వైద్యులు బిపి, షుగర్ టెస్టులు నిర్వహించిన అనంతరం అవసరమైన వారికి మిగతా పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారని,ఈ ఉచిత పరీక్షలను దాదాపు 100 మంది వినియోగించుకున్నట్లు,వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఈ సందర్భంగా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించిన ఫార్చ్యూన్ మెడికేర్ హాస్పిటల్ యాజమాన్యానికి అధ్యక్షులు గుడిసె సదానందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సభ్యుల సహకారంతో సంస్థను కాపాడుకుందాం.

## - సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

**సూర్య సిరిసిల్ల టౌన్**

లాభాల బాటలో పయనిస్తున్న సహకార విద్యుత్ సరఫరా సంస్థను ట్రాన్స్కో లో విలీనం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని,సభ్యుల సహకారంతో సంస్థను కాపాడుకుంటామని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు.సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థ సెస్ 50వ మహాసభ చైర్మన్ చిక్కాల రామారావు అధ్యక్షతన బుధవారం పద్మనాయక ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.సెస్ పరిధిలోని గ్రామ ప్రాతినిధ్య సభ్యుల సమక్షంలో మహాసభ నిర్వహించారు.ఈ మహాసభలో 2022-23 సంవత్సరం ఆడిట్ జమ కర్చులు,ఆస్తి,అప్పుల పట్టికను,అంచనా బడ్జెట్ ను ఆదయ వ్యాయాలు క్లుప్తంగా చదివి ఆమోదించారు. పాలకవర్గ సభ్యుల సిట్టింగ్ ఫీజ్ 5000 పెంచుతూ తీర్మానం చేశారు.ప్రాథమిక సభ్యుల కనీస వాటాదనం 20 రూపాయల నుండి 300 రూపాయలకు పెంచుతూ మహాసభ ఆమోదం తెలిపింది.అనంతరం ఆయా గ్రామాల్లో



నెలకొన్న సమస్యల్ని సభా దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం చిక్కాల రామారావు మాట్లాడుతూ ప్రస్తుతం సంస్థ లాభాల బాటలో పయనిస్తుందని మేము అధికారంలోకి రాక ముందు తొమ్మిది నుండి 10 కోట్లు విద్యుత్ డిమాండ్ ఉండేదని,ప్రస్తుతం 20 కోట్లకు పెరిగిందన్నారు.సంస్థకు ప్రజల నుండి 135 కోట్లు బకాయిలు రావాల్సి ఉందని ఎన్నికల నేపథ్యంలో వసూలు చేయలేకపోయామన్నారు.ప్రభుత్వం, ప్రజల నుండి సుమారు 700 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని, సెస్ సంస్థ విద్యుత్ సంస్థకు 600 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు.సెస్ పరిధిలో సుమారు 20 సబ్ స్టేషన్లు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని,రానున్న 20 సంవత్సరాల పాటు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపడుతున్నట్లు చిక్కాల రామారావు తెలిపారు. లాభాల బాటలో పయనిస్తున్న సెస్ ను కొందరు విలీనం చేసే కుట్ర చేస్తున్నారని సభ్యుల సహకారంతో సంస్థను కాపాడుకుంటామని రామారావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సెస్ ఎండి శ్రీనివాస్ రెడ్డి,సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,డైరెక్టర్లు దారుణం లక్ష్మీనారాయణ, మల్లుగారి రవీందర్ రెడ్డి,గారీనేని నారాయణరావు, వరుస కృష్ణహరి,సంతుపట్ల అంజిరెడ్డి,మాడుగుల మల్లేశం పొన్నాల శ్రీనివాసరావు,ఆకుల గంగారం, నామాల ఉమా,రేగులపాటి హరిచరణ్ రావు, ఆకుల దేవరాజ%శీ%,కొట్టేపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ,మున్సిపల్ కార్మికుల ధర్నా

**సూర్య సిరిసిల్ల టౌన్ 03**



గ్రామ పంచాయతీ,మున్సిపల్ కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం తగదని,సమస్యలు పరిష్కరించకుంటే చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి చేపడతామని మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం రోజున మున్సిపల్ వర్కర్స్ యూనియన్గ్రా,మపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి కలెక్టర్ కు వినతి పత్రం అందించడం జరిగింది.ఇట్టి ధర్నా కార్యక్రమానికి తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జనగాం రాయమల్లు హాజరై మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా గ్రామాలు,పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం కష్టపడి పని చేస్తూ సేవలందిస్తున్న గ్రామపంచాయతీ,మున్సిపల్ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ప్రస్తుతం అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారంలోకి వచ్చే ముందు మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచుతామని, సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.అధికారంలో వచ్చి ఆరు నెలలు గడిచినా ఇప్పటి వరకు ఏ ఒక్క సమస్య పరిష్కరించకపోగా వేతనాలు సరిగా ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత శాఖ మంత్రులు వెంటనే గ్రామ పంచాయతీ,మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని,ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా,ఇన్సూరెన్స్ సదుపాయాలు కల్పించి పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని లేకుంటే రానున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ,మున్సిపల్ కార్మికులందరితో చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రం అశోక్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య,కార్యదర్శి అన్నల్దాస్ గణేష్,గురజాల శ్రీధర్మ్,న్సిపల్, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు కాసారపు శంకర్,లింగంపల్లి కృష్ణవే శ్రీనివాస్,మహేష్,పద్మ,మమత,లక్ష్మి,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## టేకుర్తి మోడల్ స్కూల్లో మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు

**సూర్య, ఇల్లందకుంట**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా రూరల్ సీఐ కిషోర్, ఎస్సై రాజకుమార్ ల ఆధ్వ ర్యంలో మండలంలోని టేకుర్తి మోడల్ స్కూల్లోని విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్ర ᐟమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నతనం నుండి మాదకద్రవ్యాలు తీసుకోవడం వలన కలిగే దుష్ప్రయోజనాల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. తెలిసి తెలియని వయసులో విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ఒక్కసారి మత్తుకు బానిసైతే అది మన బ్రతుకులను చిత్తు చేసే వరకు వదిలిపెట్టదని, కావున విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ వాటికి బానిసగా కాకూడదని, కేవలం తమ చదువు పైనే దృష్టిని కేంద్రీకరించి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం "మాదకద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత" , " నీ జీవిత గమ్యాన్ని నూరేళ్ల జీవితాన్ని మత్తు మందుకు తాకట్టు పెట్టొద్దు ", " డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిస్తాం" అనే స్లోగన్లతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ కిషోర్, ఎస్సై రాజకుమార్ లతో పాటు హెడ్ కానిస్టేబుల్ అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సాహు మహారాజ్ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

సాహూ మహారాజ్ 150 వ జయంతి వేడుకలు బుధవారం హుజురాబాద్ పట్టణంలో మానవవాద నిలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మానవ వికా స వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొ%శీ%టాల బుచ్చయ్య, నాగరాజు, వేల్పుల మల్లేష్, సంధ్యేల వెంకన్న, రాం శ్రీనివాస్, బెల్లి రాజయ్య, పల్లె ప్రశాంత్, మారేపెల్లి మొగిలయ్య, మంద సమ్మయ్య, మల్లయ్య , రాం సారయ్య, బొడ్డు ఐలయ్య, కొకంటి స్వామి, కొమురయ్య, కోడూరి సమ్మయ్య, ప్రభాకర్, మౌటం రవీందర్, చల్లూరి రాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో పిల్లలకు స్కూల్ బ్యాగులు అందచేత

**సూర్య, చొప్పదండి**

గుమ్లాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఉదారం మాన్విత జ్ఞాపకార్థం వారి తండ్రి ఉదరం శ్రీనివాస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పదివేల రూపాయలు విలువ గల స్కూల్ బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కూతురు జ్ఞాపకార్థం గత 3 సంవత్సరాల నుండి నేను చదువుకున్న పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్కులు అందజేస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముత్యాల తిరుపతి రెడ్డి,ఇజ్జగిరి శ్రీనివాస్ , బిసవేని రాజశేఖర్ గౌడ్, మెండే కొమ్రయ్య రామడుగు ప్రశాంత్, మండల శ్రీనివాస్ ,ప్రధానోపాధ్యాయులు జి వీరేశం,సదానందం, ప్రణీత పాల్గొన్నారు.



## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు

**- వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు : గుడిసె సదానందం**

**సూర్య, వేములవాడ టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం బార్ అసోసియేషన్ న్యాయవాదులకు, న్యాయవాద కుటుంబాలకు, కోర్టు సిబ్బందికి ఉచితంగా నిర్వహించిన ఉచిత మెగావైద్య శిబిరంలో గుండె స్కానింగ్ (2డీ ఈకో), బీపీ, షుగర్,ఈసీజీ టెస్టులను ఉచితంగా నిర్వహించారు. మొదటగా వైద్యులు బిపి, షుగర్ టెస్టులు నిర్వహించిన అనంతరం అవసరమైన వారికి మిగతా పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారని,ఈ ఉచిత పరీక్షలను దాదాపు 100 మంది వినియోగించుకున్నట్లు,వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఈ సందర్భంగా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించిన ఫార్చ్యూన్ మెడికేర్ హాస్పిటల్ యాజమాన్యానికి అధ్యక్షులు గుడిసె సదానందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కొనసాగుతున్న అంబలి కేంద్రం.....

**సూర్య, వీణవంక**

ఆ.... అంబలి కేంద్రానికి 60 రోజులు.... ! నేటితో 2 నెలలు పూర్తి..... ప్రజల్లో ఆదరణ రోజు రోజుకు పెరుగుతుంది ఈ అంబలి కేంద్రానికి..... వివరాల ప్రకారం... వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు గత రెండు నెలలుగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా బుధవారం రోజుతో 60 వ రోజు త్రాగునీరు సరఫరా, రాగుల జావ (అంబలి) పంపిణి చేశారు. ఇల్లందకుంట గ్రామానికి చెందిన స్వర్గీయ ఆళ్ళ మల్లయ్య (సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు) జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు భార్య ఆళ్ళ లింగమ్మ, కుమారుడు - కోడలు ఆళ్ళ కుమార్ - పుష్పలత, మనుమలు ఆళ్ళ శ్రీకాంత్, ఆళ్ళ రాజ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు చేస్తున్న స్వచ్ఛంద కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని కొనియాడారు. మాకు ఈ చక్కటి అవకాశాన్ని కల్పించిన సంస్థ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ కవి, గాయకులు మాట్లాడుతూ నేటితో రెండు నెలలు అంబలి, త్రాగునీరు సరఫరా కార్యక్రమాన్ని ముగిస్తున్నామని తెలిపారు. ఈ రెండు నెలలు మాకు సహకరించినటువంటి దాతలకు, నా తోటి వ్యవస్థాపక సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని, మా కార్యక్రమాలు ప్రజల కొరకు అవసరమైన సేవలను కొనసాగిస్తూనే ఉంటామని పేర్కొన్నారు.

## చొప్పదండి లో కూరగాయలు, గొర్రెల టెండర్

**సూర్య, చొప్పదండి**

పురపాలక సంఘం చొప్పదండి కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను జూలై-2024 నుండి మార్చి-2025 వరకు (9) నెలలకు కూరగాయల వారసంత,గొర్రె, మేకల వారసంతలను మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ అధ్యక్షతన కమిషనర్ కె. నాగరాజు సమక్షములో బహిరంగ వేలం నిర్వహించారు.ఈ కూరగాయల వారసంత వేళములో ముగ్గురు గురు పాల్గొనగా కొత్తూరి శ్రీనివాస్ రూ1,75,000-00 లకు అధిక వేళము పాట పాడి వేళము హక్కులు పొందారు.అలాగే గొర్రె, మేకల వారసంత వేళములో 4గురు పాల్గొనగా కొత్తూరి మహేష్ రూ? 7,26,000-00 లకు అధిక వేళము పాట పాడి వేళము హక్కులు పొందారని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో మేనేజర్ డి. ప్రశాంత్కుమార్, కార్యాలయ సిబ్బంది వేళం పాట దారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్ములన దినోత్సవం

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని టేకుర్తి మోడల్ స్కూల్లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్ములన దినోత్సవం సంద ర్భంగా విద్యార్థులకు మాదక ᐟద్రవ్యాల నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల గురించి, వాటి వలన కలిగే దుష్పరిణామాలు, నాడీ వ్యవస్థ పై అవి చూపే తీవ్ర ప్రభావాల గురించి సామాజికంగా ఆర్థికంగా ఎదుర్కొంటున్న సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.